జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 08 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 61 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పంజాబ్‌లో ఈడీ సోదాలు

**కిందకు విసిరేసిన నోట్ల కట్టల బ్యాగులు**

**కారులో వచ్చిన డ్రైవర్ వాటితో పరార్**

చండీఘడ్,మే7(ప్రజాజ్యోతి): పంజాబ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈడీ దాడుల భయంతో.. రూ.500 నోట్ల కట్టలతో నిండిన

మిగతా1 2లో..

## తండాలున్న ప్రాంతాల్లో ఇళ్ల సంఖ్య పెంచాలి: కోమటిరెడ్డి

హైదరాబాద్,మే7(ప్రజాజ్యోతి): దేవరకొండ,ఆలేరు లాంటి ఎస్టీ జనాభా,తండాలు అధికంగా ఉన్న నియోజక వర్గాల్లో అదనపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటిని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

మిగతా 2లో..

# తమిళనాట కొనసాగుతున్న ఉత్కంఠ

**గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ**

- మద్దతు లేఖలు కోరిన గవర్నర్
- టీవీకేకి అధికారంపై తొలగని అనిశ్చితి
- మద్దతు లేఖలే అసలు సమస్య
- మెజార్టీ కోసం ప్రయత్నించని విజయ్
- గతంలోనూ అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య
- గవర్నర్ల విచక్షణ మేరకు నిర్ణయాలు



చెన్నై,మే7(ప్రజాజ్యోతి): తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.

మిగతా 2లో..

## గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

- నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు
- అతిపెద్ద పార్టీగా టీవీకేను ఆహ్వానించాలి
- గవర్నర్ తాత్సారం చేయడం తగదు
- తమిళనాడు లెఫ్ట్ పార్టీల డిమాండ్

చెన్నైచెన్నై,మే7(ప్రజాజ్యోతి): తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు అంశం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తోంది. అత్యధిక స్థానాలు సాధించిన టివికె అధినేత విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టబోతోంది. గవర్నర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నేడురాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. తమిళనాడు కాంగ్రెస్

మిగతా 2లో..

# రాజీనామాకు మమత ససేమిరా

## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రద్దు

## గవర్నర్ ఆర్ఎన్ రవి ఉత్తర్వులు



కోల్‌కతా,మే7(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. రాజీనామా చేసేది లేదని

మిగతా 12లో..




# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- గృహ విప్లవంతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటును ఉపేక్షించేది లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే 7(ప్రజాజ్యోతి): ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు

మిగతా 2లో..

## నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి**

**ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి పిలుపు**

హైదరాబాద్,మే7(ప్రజాజ్యోతి): ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి

మిగతా 2లో..

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

- రిపీటెడ్‌గా పట్టుబడితే పీడీ యాక్ట్!
- ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు
- ఈగల్ ఫోర్స్‌పై సమీక్షలో డీజీపీ ఆనంద్



హైదరాబాద్,మే7(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష

మిగతా 12లో..

# కరీంనగర్‌లో దాడులతో ఉద్రిక్తత

- గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి
- కౌశిక్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం
- లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు
- మండిపడ్డ కేటీఆర్, హరీష్ రావులు



కరీంనగర్,మే7(ప్రజాజ్యోతి): కరీంనగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేశారు. కిటికీల అద్దాలు పగులగొట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. దీంతో హుజురాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలోకి బీజేపీ శ్రేణులు చొచ్చుకెళ్లారు. ఇరు పార్టీలకు

మిగతా 12లో..

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్




## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే 7 (ప్రజాజ్యోతి): అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్

మిగతా 12లో..

## 2లక్షల రుణమాఫీ చూపించండి

**లేకుంటే రాజకీయ సన్యాసం తీసుకోండి**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు వేముల సవాల్**

హైదరాబాద్,మే 7 (ప్రజాజ్యోతి): రాహుల్ గాంధీ చెప్పినట్టు ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగి ఉంటే.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటా.. నువ్వు సిద్ధమా అంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్ విసిరారు.

మిగతా 12లో..

## లక్ష్మీపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ మే 7 (ప్రజాజ్యోతి) :** కడెం మండలం లక్ష్మిపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెయిట్ మెషిన్ పై వరి ధాన్యాన్ని నాణ్యత చూసారు . ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా , మహిళా సంఘాల ద్వారా అనేక ప్రభుత్వ సంక్షేమ పతకాలను అందిస్తున్నాం అని ,ఐకేపీ ఆధ్వర్యంలో వివో సంఘాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరకే కొనుగోలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివో సంఘాల మహిళా నాయకులు , ఐకేపీ అధికారులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అటవీ అడ్డంకులు తొలగించాలి

– డీఎఫ్ఓకు ఆదివాసి నాయకుల వినతి





**నేరడిగొండ మే 07, (ప్రజా జ్యోతి) :** అటవీ శాఖ పరిధిలోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆదివాసీ నాయకులు, సర్పంచ్‌లు ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖాధికారి (డీఎఫ్ఓ)ని కలిసి విన్నవించారు. పీచర మరియు నాగమల్యాల్ గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి అత్యంత కీలకమైన త్రి ఫేస్ విద్యుత్ సరఫరా, అంతర్గత రోడ్ల నిర్మాణం, మరియు ఇండ్ల నిర్మాణాలను ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని వారు డీఎఫ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. అటవీ నిబంధనల సాకుతో పనులను నిలిపివేయడం వల్ల తమ గ్రామాలు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని వివరించారు. ఈ సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, తమ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని కోరుతూ పీచర సర్పంచ్ బైరి రాజేందర్, నాగమల్యాల్ సర్పంచ్ గోడం అమృత్ మరియు గ్రామస్తులు డీఎఫ్ఓకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం స్పందించి ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.

## కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ కె.హరిత





**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి (వాంకిడి) మే 07 ప్రజా జ్యోతి :** కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో మహిళా సాధికారత సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్ ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ ద్వారా మహిళలు జీవనోపాధిని పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు వస్త్రధారణ పై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నందున తదనగుణంగా ఎంబ్రాయిడరీ డిమాండ్ ఉన్నందున మహిళలు కుట్టుమిషన్ శిక్షణ తీసుకోవడం ద్వారా జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. కుట్టుమిషన్ల శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో అందిస్తున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలకు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని శిక్షణ పొందిన మహిళలు నలుగురికి ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మహిళా సాధికార దాసోసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కుసుమ విజయ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## డోడ్డీగూడలో ఉపాధి హామీ పనుల పరిశీలన



**ఆసిఫాబాద్ మే 7 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం డోడ్డీగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎనగొంది, డోడ్డీగూడ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఉప సర్పంచి దుర్గం భీంరావ్, కార్యదర్శి రమాదేవి పరిశీలించారు. వార్డు సభ్యులు మాడవి జైరాం, నాగోశే నిర్మల, మాడవి పగ్గుబాయి, ఆత్రం విమలబాయితో కలిసి పనుల నాణ్యత, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పనుల పురోగతిని పరిశీలించారు. కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు గ్రీన్‌మ్యాట్‌లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల కోసం ఫస్ట్‌ఎయిడ్ కిట్‌ను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కుంరం గోదుబాయి, ఆత్రం భీంబాయి, ఆశా వర్కర్లకు, అవసరమైన వారికి టాబ్లెట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం పనులు మరింత సమర్థవంతంగా కొనసాగాలని ఉప సర్పంచి దుర్గం భీంరావ్ సూచించారు. కార్యక్రమంలో మేట్లు మాడవి సోనేరావు, ఆత్రం ఆనంద్‌రావ్, నాగోశే సోమా, సురేష్, భీము, ముకుందరావు, మాణికరావు, రాము, నాగోశే సంతోష్, భరత్, అబాజీ, సోమా, భీంరావ్, గజానంద్, సురేష్, నాందేవ్, నాగమ్మ, కమలబాయి, లక్ష్మి, కలబై, అన్నిబాయి తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

– ఖానాపూర్ మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

– రైతు లాభ స్థాయి పంటలతో పాటు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్





**ఖానాపూర్ మే 7(ప్రజాజ్యోతి) :** రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే పంటలు విక్రయించుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఖానాపూర్ మండల సత్తెనపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నరు ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాలాపన చేశారు. అధికారులు, రైతులకు పంటల సాగు పైన దిశ నిర్దేశం చేశారు,ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు కృషి చేయాలని ప్రభుత్వం ద్వారా అందుతున్న సబ్సిడీ రుణాలను ఉపయోగించుకొని,ఉద్యాన పంటలు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం చేయడం,పెంపుడల ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు కృషి చేయాలన్నారు. అవగాహన లేని రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తూ అండగా నిలవాలన్నారు . ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకొని రైతు ఎదగాలని వారిని రాష్ట్రంలో అనేక అధునాతన పంటల సాగుకు ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు,రైతుకు డ్రోన్స్ మరియు నూతన పరికరాల ఉపయోగ అవగాహన కొరకు ఇలాంటి కార్యక్రమాలు అధికారులు ఏర్పాటు చేయడం హర్షణీయం.రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్ల కొనుగోలు, ఐకేపీ కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎర్పాటు చేసి ప్రభుత్వమే నేరుగా రైతుల నుండి కొనుగోలు చేస్తుంది అన్నారు.ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యేఈ కార్యక్రమంలో ఖానాపూర్ సత్తెనపల్లిల పిఎసిఎస్ చైర్మన్లు శ్రీనివాసరెడ్డి అమంద శ్రీనివాస్ ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్ వ్యవసాయ అధికారి విద్యుత్ అధికారి మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజరసత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్ అధికారులు,రైతులు,ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో అట్టర్ ఫ్లాప్ అవుతున్న సర్పంచ్

గెలిపించిన వారినే మర్చిపోయాడంటూ గ్రామంలో తీవ్ర చర్చ



**జైపూర్ మే 7 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని ఓ ప్రత్యేక గ్రామానికి ఇటీవల సర్పంచ్‌గా గెలిచిన వ్యక్తిపై రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోందన్న చర్చ గ్రామంలో జోరుగా సాగుతోంది. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరుగుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యం అంటూ పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన సర్పంచ్ గెలిచిన తర్వాత మాత్రం ప్రజలకు పూర్తిగా దూరమయ్యాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నికల సమయంలో తన వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలు యువకులు గ్రామంలో అసహనం వ్యక్తం చేస్తున్నారు.రాత్రింబవళ్లు కష్టపడి బలమైన వ్యవస్థను ఎదుర్కొని గెలిపించిన వారినే ఇప్పుడు గుర్తించకపోవడం ఏమిటని పలువురు మండిపడుతున్నట్లు సమాచారం. గ్రామ సమస్యలపై స్పందన లేకపోవడం, ప్రజలకు అందుబాటులో లేకుండా వ్యవహరించడం, కొందరు వ్యక్తులకే ప్రాధాన్యం ఇస్తూ మిగతావారిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామంలో సర్పంచ్‌పై వ్యతిరేక వాతావరణం ఏర్పడుతోందని స్థానికంగా చర్చ నడుస్తోంది. గెలిచే వరకు చేతులు కలిపాడు గెలిచిన తర్వాత ముఖం కూడా చూపించడం లేదు. ప్రజలతో కాదు కొందరి చుట్టూనే తిరుగుతున్నాడు అంటూ గ్రామ ప్రజలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక గ్రామంలో అభివృద్ధి పనులు కూడా ఆశించిన స్థాయిలో కనిపించకపోవడంతో ప్రజల్లో మరింత అసంతృప్తి పెరుగుతోందని సమాచారం. సర్పంచ్ తీరు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో గ్రామ రాజకీయాల్లో పెద్ద ఎత్తున మార్పులు రావడం ఖాయమనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.గెలిపించిన వారినే మర్చిపోయిన నాయకుడికి ప్రజలు కూడా సమయం వచ్చినప్పుడు గట్టి సమాధానం చెబుతారు.అంటూ మాటలు వినిపిస్తున్నాయి.

## మంచిర్యాల రాముని చెరువు పరిరక్షణకు చర్యలను చేపట్టాలి

– ఈఎన్‌సీకి బీజేపీ నాయకుల వినతిపత్రం



**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ అధికారి ఈఎన్‌సీ జనరల్ రమేష్‌ను ఆయన కార్యాలయంలో మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గురువారం కలిసి, మంచిర్యాల నగరంలోని రాముని చెరువు పరిస్థితిపై తక్షణ చర్యలు చేపట్టాలని గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు తులా మధుసూదన్ రావు మాట్లాడుతూ, మంచిర్యాల నగరం నడిబొడ్డున ఉన్న రాముని చెరువు 47 ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగి ఉందని తెలిపారు. ప్రస్తుతం చెరువు అన్యాక్రాంతానికి గురవుతోందని, చెరువు మధ్యలోనే రోడ్డు నిర్మాణం చేపట్టారని, చెరువును ఇష్టారీ తిలో మట్టితో నింపుతు న్నారని ఆరోపించారు. గతంలో ముత్తెడు కూలగొట్టినా కూడా అధికారులు చర్యలు చేపట్టలేదని, చెరువు భూమిలోనే పార్కు నిర్మాణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ అంశాలపై స్థానిక అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా స్పందన లేకపోయిందని, ఉప లోకాయుక్త న్యాయస్థానానికి కూడా ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. అయితే అధికారు లు లోకాయుక్తకు తప్పుడు సమాచారం అందిస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. జిల్లాలోని చెరువులను పరిరక్షించేందుకు మంచిర్యాల జిల్లాకు కూడా హైడ్రా తరహా సంస్థను తీసుకురావాలని కోరారు. రాముని చెరువులో కొంత భాగాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కి ఇవ్వడానికి స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు, క్రికెట్ అసోసియేషన్ కి రాహుల్ చెరువు కొంత బాగానే ఇస్తే చెరువును పూడ్చి మైదానంగా మార్చే కుట్ర కూడా జరుగుతుందని దీన్ని అడ్డుకోవాలని ఈఎన్సికి తెలిపారు. దీనిపై స్పందించిన ఈఎన్‌సీ రమేష్, రాముని చెరువు అంశంపై సమగ్ర విచారణ చేపడతానని హామీ ఇచ్చారు. చెరువు పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని, చెరువును పునరుద్ధరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. అవసరమైతే మంచిర్యాల జిల్లాకు వచ్చి చెరువులను స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి నాగేశ్వరరావు, తులా మధుసూదన్ రావు, బొలిశెట్టి తిరుపతి, బానోతు దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి అవగాహనతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

నేడు ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా ఆళవందార్ వేణు మాధవ్ పిలుపు




**మంచిర్యాల, 7,మే (ప్రజా జ్యోతి) :** ప్రతి సంవత్సరం మే 8న నిర్వహించే ప్రపంచ తలసేమియా దినోత్సవం సమాజంలో ఇంకా పూర్తిగా అవగాహన లేని వారసత్వ రక్త వ్యాధి తలసేమియా గురించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ దినోత్సవం కేవలం ఒక ఆచారం మాత్రమే కాకుండా, లక్షలాది కుటుంబాలు ఎదుర్కొంటున్న బాధలను గుర్తు చేసే సామాజిక బాధ్యత అని అన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన రక్త వ్యాధి కాగా, ఈ వ్యాధిలో శరీరం సరైన స్థాయిలో హీమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేయలేకపోతుందన్నారు. దీంతో రక్తహీనత, తీవ్రమైన అలసట, పిల్లల్లో ఎదుగుదల లో ఆలస్యం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి పిల్లలకు వారసత్వంగా సంక్రమిస్తుం దని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా సుమారు 13 లక్షల మందికి పైగా తలసేమియా బాధితులు ఉన్నారని, ప్రపంచ జనాభాలో దాదాపు 5 శాతం మంది హీమోగ్లోబిన్ లోపాలకు క్యారియర్లుగా ఉన్నారన్నారు. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, మెడిటరేనియన్ ప్రాంతాల్లో ఈ వ్యాధి అధికంగా కనిపిస్తోందన్నారు. భారత దేశంలో కూడా ప్రతి సంవత్సరం వేలాది మంది చిన్నారులు తలసేమియాతో జన్మిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం, ముందస్తు రక్తపరీక్షలు చేయించుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమి స్తున్నదన్నారు. పెళ్లికి ముందు రక్తపరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా క్యారియర్లను గుర్తించవచ్చని, ఇద్దరూ క్యారియర్లు అయితే పిల్లలకు వ్యాధి వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. అందువల్ల యువత ముందుగానే స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమన్నారు. తలసేమియా మేజర్‌తో బాధపడుతున్న పిల్లలకు తరచూ రక్త మార్పిడి అవసరమవుతుందని, దీర్ఘకాలిక చికిత్స ఖర్చుతో కూడుకున్నదిగా మారి పేద కుటుంబాలకు భారంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉచిత రక్తపరీక్షలు, చికిత్సా కేంద్రాలు, అవసరమైన ఔషధాల సరఫరా వంటి అంశాల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. అలాగే ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పాఠశాలలు, కళాశాలలు మరియు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ద్వారా తలసేమియా నియంత్రణ సాధ్య మవుతుందని తెలిపారు. “నివారణే ఉత్తమ వైద్యం” అనే నానుడి తలసేమియా విషయంలో మరింత ప్రాధాన్యత సంతరించు కుంటుందని తెలుపుతూ, ఆళవందార్ వేణు మాధవ్, తలసేమియాను ఓడించాలంటే అవగాహననే ఆయుధంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## యూరియా వాడకాన్ని తగ్గించు భూసారాన్ని పెంచు’ శాస్త్రవేత్త లక్ష్మీ నారాయణమ్మ






**జన్నారం,మే7(ప్రజాజ్యోతి) :** మండలంలోని కలమడుగు గ్రామంలో ‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి రాబోవు వానాకాలం సాగుకు రైతులను సన్నద్ధం చేశారు.’యూరియా వాడకాన్ని తగ్గించు – భూసారాన్ని పెంచు’ అనే నినాదంతో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త వి.లక్ష్మి నారాయణమ్మ రైతులకు పలు కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు భూసార పరీక్షలు, నేల ఆరోగ్యం, సాయిల్ హెల్త్ కార్డు ఆవశ్యకత,భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం,పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత,చౌడు నేలల యాజమాన్యం,వాతావరణ ఆధారిత పంట సాగు, అనుకూలమైన వంగడాల ఎంపిక,పంట మార్పిడి ప్రాధాన్యత, ఎరువుల వాణిజ్యం, ముఖ్యంగా నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని,అధిక యూరియా వాడకం వల్ల భూసారం దెబ్బతింటుందని, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడి భూసారం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో దివ్య, గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియంలో జిల్లా స్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని మధీహాను సన్మానించిన

– ఖానాపూర్ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, మే 7 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అయ్యూబ్ కుమార్తె సయ్యద్ మధీహా ఉర్దూ మీడియంలో 555 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటింది ఈ మేరకు ఖానాపూర్ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్బాలికను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థిని మధీహాకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, కౌన్సిలర్ గొర్రె గంగాధర్, నాయకులు అమానుల్లా ఖాన్, జన్నారపు శంకర్, చరణ్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గాజిలి శివారులో సర్ప విన్యాసం

కెమెరాకు చిక్కిన జంట పాముల సయ్యాట



**నేరడిగొండ, మే 7 ప్రజాజ్యోతి :** ప్రకృతి సోయగాలకు నిలయమైన నేరడిగొండ మండలంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. మండలంలోని కుమారి గ్రామ శివారులో ఉన్న గాజిలి రాజరాజేశ్వర ఆలయ సమీపాన బొడ్డు అరుణ్ గౌడ్ అనే రైతు చేను పక్కన గల రహదారిపై రెండు పొడవైన తాడిజెర్రీ పాములు జంటగా అల్లరి చేస్తూ, సయ్యాటలాడుతూ కనిపించాయి. ఒకదానికొకటి పెనవేసు కుంటూ ఆ పాములు చేసిన విన్యాసం చూసేవారికి ఒకవైపు భయాన్ని, మరోవైపు ప్రకృతి అద్భుతాన్ని చూస్తున్నామన్న ఆనందాన్ని కలిగించింది. ఈ అరుదైన దృశ్యాన్ని రైతు అరుణ్ గౌడ్ తన మొబైల్ ఫోన్‌లో బంధించారు. ప్రస్తుతం ఈ వీడియో స్థానికంగా వైరల్‌గా మారింది.

**వన్యప్రాణులకు ఆలవాలంగా ప్రకృతి :** పచ్చని అడవులు, విస్తారమైన పంటచేలు, నిండుగా ఉన్న జలసిరుల కారణంగా ఈ ప్రాంతం పశుపక్షాదులతో పాటు పాములకు కూడా సురక్షితమైన ఆవాసంగా మారింది. సాధారణంగా అడవులు, సాగునీటి వనరులు పుష్కలంగా ఉన్న గ్రామాల్లో ఇలాంటి ప్రకృతి దృశ్యాలు తరచుగా కనిపిస్తూనే ఉంటాయి. కాలుష్యానికి దూరంగా, అటవీ వాతావరణానికి చేరువగా ఉన్న ఇలాంటి ప్రాంతాల్లో నివసించడం మన అదృష్టమని స్థానికులు పేర్కొంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నేరడిగొండ, మే 07 ప్రజాజ్యోతి :** నేరడిగొండ మండల కేంద్రంలో గురువారం జరిగిన వివాహ వేడుకకు బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. కుమారి గ్రామానికి చెందిన ఓర్స నడిపి గంగయ్య కుమారుడు వొర్స గిరి (రాము యాదవ్) వివాహం నేరడిగొండలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందజేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఇచ్చోడ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, గాడ్గే సుభాష్, మాజీ ఎంపీటీసీ వి సవిత చంద్రశేఖర్, కుమారి ఉపసర్పంచ్ ఆడేపు రవి, విఎన్ రాజేశ్వర్,వి. ప్రమోద్ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షునిగా రాజేష్ గౌడ్



**ఖానాపూర్ మే 7 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ రాష్ట్ర కార్యనిర్వాహకాధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి నిర్మల్ జిల్లాకు చెందిన పొన్నం నారాయణ గౌడ్‌లు గౌడ సంఘానికి సేవలందించిన హైదరాబాద్ జిల్లా అధ్యక్షునిగా బబ్బురి రాజేష్ గౌడ్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు జంట నగరాల్లో గౌడ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# రైతులకు సౌర విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం

## పీఎం కుసుమ్, పీఎం సూర్య ఘర్ పథకాలపై అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్, మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం మిడ్జిల్ మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం కుసుమ్ పథకం, ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాల ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి, ఆదాయ అవకాశాలపై అధికారులు రైతులకు వివరించారు. ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ ఎస్ఈ భీమా నాయక్ మాట్లాడుతూ పీఎం కుసుమ్-ఎ పథకం కింద రాష్ట్రంలో వ్యవసాయ భూములు, బంజరు భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి రైతులు విద్యుత్ ఉత్పత్తి చేసి విక్రయించవచ్చని తెలిపారు. 33/11 కిలోవాట్ సబ్‌స్టేషన్ రైతు ఏర్పాటు చేసుకునే ప్రదేశానికి 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని చెప్పారు. 0.5 నుంచి 2 మెగావాట్ సామర్థ్యంతో 25 సంవత్సరాల లీజు విధానంలో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ విధానం ద్వారా బొగ్గు, డీజిల్ వినియోగం తగ్గి పర్యావరణ సమతుల్యతకు దోహదం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద ఇంటి పైకప్పుపై సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసి విద్యుత్



ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్తును యూనిట్‌కు రూ.3.14 చొప్పున తెలంగాణ విద్యుత్ శాఖకు విక్రయించే అవకాశం ఉందన్నారు. ఈ పథకానికి రైతులు నేరుగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పథకంలో సాధారణ లబ్ధిదారులకు 80 శాతం వరకు సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 100 శాతం సబ్సిడీ లభిస్తుందని వివరించారు. గృహ జ్యోతి లబ్ధిదారులు తమ గృహ వినియోగానికి అవసరమైన విద్యుత్తును వినియోగించుకుని మిగిలిన విద్యుత్తును విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్ మాట్లాడుతూ మే 4 నుంచి 9 వరకు రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రైతు వేదికలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. రైతులు ఈ పథకాలపై అవగాహన పెంచుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ పందిరి, మండల విద్యుత్ శాఖ ఏఈ, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, ఎంపీడీవో గీతాంజలి, ఏఈవోలు, మిడ్జిల్ సర్పంచ్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారి, బైరంపల్లి సర్పంచ్ గోపాల్, దోనూరు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లింగతాండ సర్పంచ్ మణిశంకర్, కొత్తపల్లి సర్పంచ్ డోలు మంగమ్మ శ్రీనివాసులు, మసిగుండ్ల సర్పంచ్ శ్రీశైలం యాదవ్, వేముల సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యశోదమ్మకు నివాళులర్పించిన టీఎస్‌యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

వనపర్తి ప్రతినిధి, మే 7 (ప్రజాజ్యోతి): తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి జి. మధుగౌడ్ తల్లి యశోదమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా కడుకుంట్ల గ్రామంలో నిర్వహించిన యశోదమ్మ దశదిన కార్యక్రమానికి టీఎస్‌యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మధుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మధుగౌడ్ కుటుంబానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి



కల్యాణి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, జిల్లా కార్యదర్శి బి. రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర అవుట్‌సైడ్ కో కన్వీనర్ శ్రీనివాస రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజ్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ గౌడ్, కార్యదర్శి సురేష్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కాటన్ నాగరాజు గౌడ్, కార్యదర్శి సతీశ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్ పాల్గొన్నారు. అలాగే యూనియన్ నాయకులు కొల్లాపూర్ రాజు, శ్రీధర్, మన్యం, నాగేంద్రచారి, తిరుపతయ్య, సాగర్, నటరాజ్, కృష్ణయ్య, పెబ్బేరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, నాయకులు రాజేంద్రప్రసాద్, రమేష్, ప్రకాష్, ఎస్వీ రమేష్, చిన్నంబాయి భాను ప్రకాష్, అశోక్, శ్రీరంగాపురం వేణు, నరేష్ తదితరులు పాల్గొని యశోదమ్మకు నివాళులర్పించారు.

# దళిత జర్నలిస్టుల ఫోరం గౌరవ సలహాదారుగా మద్దిలేటి ఎంపిక

అయిజ మే 07(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో గురువారం మద్దిలేటి నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశం నిర్వహించి,ఆయనను దళిత జర్నలిస్టుల ఫోరం గౌరవ సలహాదారుగా ఎంపిక చేశారు.గతంలో జర్నలిస్టుగా మద్దిలేటి అందించిన సేవలను గుర్తిస్తూ,ఫోరం



సభ్యులు శాలువా,మెమెంటోతో ఘనంగా సన్మానించారు.దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు కాశ పోగు జాన్ ఈ ఎంపికను ప్రకటించారు.ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ,దళిత జర్నలిస్టుల సంఘానికి తన వంతుగా అన్ని విధాల సహకారం అందిస్తూ,ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు ముందుండి సేవలు అందిస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మల్లీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఆర్. శ్రీకాంత్,జర్నలిస్టు హెచ్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

గద్వాల మే 07(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణం 21వ,వార్డు శ్రీనివాస కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఈరోజు గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు పౌష్టికాహారం,గుడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్,అంగన్వాడి టీచర్



సునీత,అంగన్వాడి ఆయా,గర్భిణులు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు. అలాగే టీఆర్ఎస్ 21వ,వార్డు నాయకులు యాదగిరి,దౌలత్,నరేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణులు,బాలింతలు,చిన్నారుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడిన వారు, అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రతి నెల అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.అలాగే ప్రస్తుతం ఎండాకాలం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులను అధిక ఎండలో బయటకు పంపకుండా ఇంటి వద్దనే జాగ్రత్తగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు.

# రైస్ మిల్లుల యజమానులకు గుప్పిట్లో కొనుగోలు కేంద్రాలు

## రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని అధికారులు: సి.ఆర్ గోవింద్ రాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 07 (ప్రజా జ్యోతి): రైస్ మిల్లులు యజమానులు, కొనుగోలు కేంద్రాలను తమ గుప్పిట్లో ఉంచుకొని రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.ఆర్ గోవింద్ రాజ్ విమర్శించారు. గురువారం రోజు నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపల్ పరిధిలో చందాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రైతులతో



మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు పడుతున్న బాధలను సిపిఎం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. 40 కేజీల బస్తా నుంచి మూడు నుండి నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రం కు దాన్యం తెచ్చిన రైతు వారం రోజులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం కాళీ బస్తా బరువు కు 600 గ్రాములు తరుగు తీయాల్సిన నిర్వాహకులు కొనుగోలు కేంద్రం వద్ద కిలన్నర, రైస్ మిల్ తమ దగ్గర తూకం చేస్తూ మరో కిలోనర 100 బస్తాలకు మరో 40 కేజీల బస్తాలు అదనంగా తీసుకుంటున్నారని మొత్తం మూడు కిలోల చొప్పున ధాన్యమును తీసుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను నిర్వ హిస్తున్న నిర్వాహకులతో రైస్ మిల్ యజమానులు కుమ్మక్కై రైతులను నిరుదోపిడి చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరంలో లేవీ బకాయి పడ్డ రైస్ మిల్లులు యజమానులపై నేటికీ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని ఆరుగాళ్లం రైతు దగపడ కుండా చూడాలని కోరారు. రైతులకు వెంటనే గన్ని బ్యాగులు పంపిణీ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అధికారులకు కోరారు. మే 11న నారాయణపేట్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి శివ రైతు సంఘం మండల నాయకులు కే అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తె పెళ్లికి అండగా నిలిచిన స్నేహితులు

## తండ్రి లేని లోటు తెలియనీయకుండా వధువును మెట్టినింటికి సాగనంపిన బాల్య మిత్రబృందం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 07: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో హృదయాలను కదిలించిన ఓ అపూర్వ సంఘటన చోటుచేసుకుంది. కీర్తిశేషులు కంసలి లక్ష్మి నారాయణ జ్ఞాపకాలు ఆయన స్నేహితుల హృదయాల్లో ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని మరోసారి నిరూపితమైంది.తండ్రి లేని లోటుతో ఉన్న ఆ కుటుంబానికి "మేమున్నాం అంటూ అండగా నిలిచిన ఆయన బాల్య స్నేహితులు నిజమైన స్నేహానికి అర్థం చెప్పారు.1987-1988 బ్యాచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు,విద్యార్థినీలు కలిసి లక్ష్మి నారాయణ కుమార్తె వినీల వివాహాన్ని తమ కుటుంబ వేడుకలా భావించి బాధ్యతగా నిర్వహించారు.వివాహానికి ముందు రోజు వధువుకు పుస్తెలు, మెట్టెలు పెళ్లి వస్త్రాల కోసం రూ.55 వేల విలువైన



సామగ్రిని అందజేయడంతో పాటు రూ.1,53,000 నగదును అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అక్కడితో ఆగకుండా పెళ్లి అనంతరం నూతన వధూవరులను ఇంటికి వెళ్లి ఆశీర్వదించారు. "నీకు అండగా మేమున్నాం ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ముందుకు సాగాలి అంటూ వినీలకు ధైర్యం చెప్పిన తీరు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేసింది తండ్రి స్థానంలో నిలబడి స్నేహితులు చూపిన ప్రేమ బాధ్యత చూసి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందభాష్పాలు మెరిశాయి.అనంతరం బంధుమిత్రుల ఆశీర్వాదాల మధ్య మంచి చీర తీసుకోమ్మా అంటూ మరికొంత నగదును అందజేసి వధువును ఘనంగా మెట్టినింటికి సాగనంపారు.ఆనందం ఆప్యాయత అనుబంధం కలిసిన ఆ క్షణాలు అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను తాకాయి.కాలం మారినా, పరిస్థితులు మారినా నిజమైన స్నేహం ఎప్పటికీ చావదని మనిషి లేనప్పటికీ అతని జ్ఞాపకాలు బంధాలను నిలబెడతాయని ఈ సంఘటన మరోసారి చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో స్నేహబంధు సభ్యులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## ప్రభుత్వ పథకాల మీద అవగహన అవసరం

## "సురక్షితమైన బాల్యం, సురజిక్షితమైన భవిష్యత్తు"

## చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మీపతి గౌడ్

నారాయణపేట ప్రతినిధి మే 07 ప్రజా జ్యోతి: నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీపురం మరియు చిన్నజట్రం గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం






జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ "రైతు లేకపోతే దేశం లేదు" అంటారు.

వ్యవసాయం అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు, ఇది ఒక సంస్కృతి, జీవన విధానం. మనకు కావాల్సిన ఆహారాన్ని అందించేది వ్యవసాయమే. రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని తెలిపారు. నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచ కంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని చెప్పారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండి మంచి రక్షణ మరియు విద్యావకాశాలు కల్పిస్తే, వారి భవిష్యత్తు (దేశ భవిష్యత్తు) సురక్షితంగా ఉంటుంది అని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి భానుచందర్ (లక్ష్మీపురం గ్రామా పంచాయతీ సెక్రటరీ) మమత ( గ్రామా సర్పంచ్), సుజాత (చిన్నజట్టం గ్రామా పంచాయత్ సెక్రటరీ), జ్యోతి (గ్రామా సర్పంచ్) మరియు శ్యామప్ప (కానిస్టేబుల్) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డిపిఓ

మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే07: నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)పి.సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో రామన్న,



ఏపీఎం కృష్ణవేణి కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులకు అందుతున్న సౌకర్యాలు, వరి తూకం ప్రక్రియ,తేమ శాతం పరిశీలన, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.సాయప్పపాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్,గ్రామ వార్డు మెంబర్లు,బి.శాంత్ కుమార్,విఓఎ లాలప్ప,రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పుల్గర్ చర్ల గ్రామంలో అక్రమ పెంటకుప్పల దందా

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న పెంటకుప్పల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీల మధ్య ప్రాంతాలు, స్మశాన వాటికలను సైతం కొందరు వ్యక్తులు పెంట నిల్వ కేంద్రాలుగా మార్చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్థులు బుధవారం ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ మండల అధ్యక్షుడు మల్లెపూల గోపాలకృష్ణ, 9వ వార్డు కలమూరు మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రహదా



రులపై పెద్దఎత్తున పెంట నిల్వ చేయడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. స్మశాన వాటికలను కూడా వదలకుండా ఆక్రమించి పెంటకుప్పలు ఏర్పాటు చేయడం దారుణమన్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా పెంటకుప్పలే దర్శనమిస్తుండటంతో దుర్వాసనలు వ్యాపిస్తున్నాయని, ఈగలు, దోమలు అధికమై ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంటకుప్పల కారణంగా గ్రామంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం నెలకొన్నదని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అక్రమంగా రహదారులు, స్మశాన వాటికలను ఆక్రమించి పెంట నిల్వ చేస్తున్న వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి



ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకుని గ్రామానికి న్యాయం చేయాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు.

# బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

–ప్రభుత్వ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి –బస్టాండ్ ఏర్పాటుకు అధికారులు చొరవ చూపాలి

నాంపల్లి, మే ,07(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండా, వానల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిలువ నీడ లేక దుకాణాల ముందు, చెట్ల కింద, రోడ్ల పక్కన నిలబడి పడిగాపులు కాయాల్సి వస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వ మరుగుదొడ్లు, టాయిలెట్స్, తాగునీటి సదుపాయాలు లేక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాంపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీ లతో పెద్ద మండలంగా, పాత తాలూకా నాంపల్లిగా చెప్పుకోవడానికి పేరుకే నాంపల్లి మండల కేంద్రంగా ఉంది. కానీ బస్టాండ్ మాత్రం లేకపోయే అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం వారాంతపు సంత ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ఎక్కువ మంది పలు రకాల నిత్యవసర సరుకులు విక్రయించడానికి రాకపోకలు సాగిస్తారు. అంగడి బజార్, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ చౌరస్తా మూడు సెంటర్లు ఉన్నప్పటికీ బస్టాండు లేదు. అలాగే హైదరాబాద్, దేవరకొండ, మిర్యాలగూడ, చండూరు నుంచి నాంపల్లి




మీదుగా పలు ప్రాంతాలకు బస్సులు వెళ్తుంటాయి. అందులో ప్రయాణికులు, డ్రైవర్లు, కండక్టర్లు, మహిళా అధికారులు ప్రయాణిస్తుంటారు.నాంపల్లిలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు నిత్యం పలు రకాల పనుల కోసం వస్తుంటారు. వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి నాంపల్లికి వచ్చే ప్రజలకు బస్టాండ్ లేక నీడ కరువైంది.

ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చలేని దుస్థితి. దాహం వేస్తే గుక్కెడు మంచి నీళ్లు కూడా దొరకని పరిస్థితి. నాంపల్లిలో బస్టాండ్ ఏర్పాటు చేయక పోవడంతో, మౌలిక వసతులు కల్పించక పోవడంతో పలు రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు తెలిపారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి బెంచీలు లేకపోవడం వల్ల ఆశ్రయం లేని ప్రదేశాల్లో వేచి చూడాల్సి వస్తుంది. బస్సుల రాకపోక వివరాలు తెలియజేసే వ్యవస్థ, ఆఫీసు లేకపోవడంతో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, నాంపల్లి మండల కేంద్రంలో బస్టాండు నిర్మించాలి. కనీస మౌలిక వసతులు, ప్రభుత్వ మరుగుదొడ్లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బస్తాలలో ఎత్తిన ధాన్యాన్ని తరలించాలి

నాంపల్లి, మే, 06 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఐకెపి కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సందర్శించడం జరిగింది. ఎండాకాలం మరియు వడగండ్ల వానతో తీవ్ర ఇబ్బందులకు అవస్థలు పడుతూ, లారీలు రాక ఎత్తిన బస్తాలు కూడా అలాగే ఉంటున్నాయని ఆందోళనతో



రైతులు ఆవేదన వెళ్లపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ తక్షణమే అధికారులు స్పందించి రైస్ మిల్లర్లతో మాట్లాడి ఎత్తిన ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి పంట తెస్తే ఆ పంటకు గిట్టుబాటు ధర లేకున్నా మార్కెట్ కొస్తే దోపిడీ చేస్తున్నారని, ఎలాంటి తేమా లేకుండా కొనుగోలు చేయాలని, రైస్ మిల్లర్లు సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, రైతులు వెంకటయ్య, సత్తయ్య, అలివేలు, పార్వతమ్మ, నరసింహ, శంకర్, సైదులు రాజేష్, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి హత్య కేసును చేదించిన పోలీసులు

నార్కట్ పల్లి, మే 6 ( ప్రజా జ్యోతి ): మండలం లోనిబ్రాహ్మణ వెల్లంల గ్రామంలో సంవత్సరంనర క్రితం జరిగిన వృద్ధురాలి హత్య కేసు ను పోలీసులు ఛేదించారు . నిందితుడు కొలను కార్తీక్ (24) ఆరోజు నుండి లియో బైక్ పై పారిపోయి పరారీలో ఉండడం జరిగింది. ఈరోజు



నార్కట్పల్లికి వస్తున్నాడన్న సమాచారంతో 1.18 లక్షల రూపాయల అప్పుతీర్చమని ఒత్తిడి చేస్తున్నదన్న కోపంతో రెబ్బ జానకమ్మ (72) వృద్ధ మహిళను హత్య చేసి ఆమెపై ఉన్న బంగారం నగలను దొంగిలించిన అదే గ్రామానికి చెందిన నిందితుడు కొలను కార్తిక్ (24). ఆరోజు నుంచి పరారీలో ఉన్న కార్తిక్ ఈ రోజు గ్రామానికి వస్తున్నాడన్న సమాచారంతో నార్కట్ పల్లి లో పోలీసులు అరెస్టు చేశారు.నేరంలో ఉపయోగించిన హోండా లియో బైక్ను స్వాధీనపరచుకొని సీజ్ చేయడం జరిగింది. నిందితుని రిమాండ్కు తరలిస్తున్నట్టు నల్లగొండ డిఎస్పి కొలను శివరామి రెడ్డి వివరించారు. కేసును చాకచక్యంగా చేదించిన నార్కెట్పల్లి నాగరాజు, ఎస్సై విష్ణు టీం ను నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించారు.నేరంలో ఉపయోగించిన హోండా లివో బైక్ సీజ్ చేసి నిందితున్ని రిమండ్ కి తరలిస్తున్నట్లు వివరాలు వెల్లడించిన నల్లగొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి, కేసును చేధించిన నార్కట్ పల్లి సిఐ నాగరాజు, ఎస్ఐ విష్ణు టీం ను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అభినందించారు.

## జహంగీర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆత్మకూరు ఎం మే 7 (ప్రజా జ్యోతి): ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన వార్త విలేఖరి పొన్నగాని జహంగీర్ గౌడ్ మాతృమూర్తి అయిన పొన్న గాని చంద్రకళ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధైర్యంగా ఉండి కుటుంబ సభ్యులను మంచిగా చూసుకోవాలని ఓదార్చారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రైతు సమన్వయ మండల అధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కోరే బిక్షపతి, యాస రంగారెడ్డి, బిజెపి మండల కార్యదర్శి నాగం సత్తిరెడ్డి, ఏనుగు కరుణాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గత పాలకుల వైఫల్యాలను చక్కదిద్దుతున్నాం... సంయమనం పాటించండి

కాస్త ఇబ్బంది ఉండొచ్చు.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది

ఊరి బయట నుండి వెళ్లాల్సిన జాతీయ రహదారి... పట్టణం నడిబొడ్డు నుండి వేసిన తప్పిదం ఎవరిదో గుర్తించాలి

డివైడర్ల ఏర్పాటులో అందరి సలహాలు తీసుకుంటాం: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మే 06,( ప్రజాజ్యోతి ): గత పాలకుల తప్పుడు నిర్ణయాలు, వైఫల్యాలను ప్రణాళిక బద్ధంగా చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రజలు సంయమనంతో సహకరించాలని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )అన్నారు.బుధవారం స్థానికంగా మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో అందరూ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ట్రాఫిక్. ఈ సమస్య ఈ రోజు పుట్టింది కాదు. గత పదేళ్ల కాలంలో జరిగిన పాలకుల వైఫల్యాలు, దూరదృష్టి లేని నిర్ణయాల ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తు న్న ఈ నరకమన్నారు.

గత తప్పిదాలు – నేటి ఇబ్బందులు :–

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే తీసుకున్న కొన్ని ముందుచూపు లేని నిర్ణయాలే నేడు మనకు శాపంగా మారాయన్నారు. కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిని పట్టణం బయట నుంచి కాకుండా, ఊరి మధ్యలో నుంచి తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం అన్నారు. మున్సిపల్ అధికారులు, నాటి నాయకులు కమర్షియల్ కాంప్లెక్సులకు పార్కింగ్ స్థలం లేకుండా, కనీస నిబంధనలుపాటించకుండా అనుమతులు ఇచ్చారు. ఆ స్వార్థం నేడు ట్రాపిక్ రూపం లో సామాన్య ప్రజల ప్రాణాల మీదకు వస్తోందన్నారు . అప్పట్లో ఆర్ అండ్ బి అధికారులు రెండు స్పష్టమైన ప్రతిపాదనలు ఇచ్చారు. ఒకటి ఈదులగూడెం బయటి నుండి బైపాస్ ఏర్పాటు చేయడం, రెండోది శ్రీనివాస్




నగర్ మీదుగా ప్రత్యామ్నాయం చూపడం. కానీ, ఆనాడు వాటిని బుట్టదాఖలు చేసి, కేవలం తమ స్వలాభం కోసం పట్టణం మధ్యలోకి జాతీయ రహదారిని తీసుకొచ్చారు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు.ఆయనహయాంలోనే, సాగర్ రోడ్ పరిధిలోని ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలంటే విగ్రహాల తొలగింపు,డివైడర్ల పునర్నిర్మాణం తప్పనిసరని అధికారులు స్పష్టంగా నివేదికలు ఇచ్చారు.అప్పట్లోనే ఈ మార్పులు చేసి ఉంటే నేడు ప్రజలకు ఈ స్థాయి ఇబ్బందులు ఉండేవి కావన్నారు.పట్టణంవేగంగా విస్తరిస్తున్న నేపథ్యం లో,పాత పద్ధతులను పక్కన పెట్టి శాస్త్రీయంగా రోడ్ల అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అధికారులు సూచించిన మార్పులను అమలు చేయడం ఇప్పుడు అనివార్యంగా మారిందన్నారు. నా లక్ష్యం ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారమన్నారు. నేను మీ ప్రతినిధిగా చెబుతున్నాను నాకు రాజకీయాల కంటే ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు.ఎవరో చేసిన తప్పులకు ప్రజలు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోలేన న్నారు.అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడం మాత్రమే కాదని,ఆ రోడ్డు మీద ప్రయాణించే మనిషి క్షేమంగా తన ఇంటికి చేరుకోవడమన్నారు.

భవిష్యత్తు కార్యాచరణ:–

పట్టణంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించడానికి అవసరమైతే కొత్త బైపాస్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు .ట్రాఫిక్ రీ–డిజైన్ చేయిస్తామని, సిగ్నలింగ్ వ్యవస్థను, పార్కింగ్ సమస్యను శాశ్వతంగా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ప్రజల సలహాలను,సూచనలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు.రాజకీయ ఆరోపణలు చేయడం నా ఉద్దేశం కాదు.కానీ, గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకూడదు.నాటి పాలకులు ప్రజల ఇబ్బందుల కంటే తమ ప్రయోజనాలే మిన్న అనుకున్నారు.కానీ నా లక్ష్యం ఒక్కటే మిర్యాలగూడ ప్రజల క్షేమన్నారు. అందరి సహకారంతో, రాజకీయాలకతీతంగా ఈ గందరగోళాన్ని చక్కదిద్ది, రాబోయే రోజుల్లో మిర్యాలగూడను ఒక ప్రణాళికాబద్ధమైన పట్టణంగాతీర్చిదిద్దుతానని హామీఇస్తున్నానన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టకుండా సహకార సంఘాలు రుణాలను అందజేయాలి: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ,మే 06,( ప్రజాజ్యోతి ): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రానున్న ఖరీఫ్ సీజన్లో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ప్రాధమిక వ్యవసాయ




సహకార సంఘాలు అందజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక –99లో రైతు వారోత్సవాలలో భాగంగా స్థానిక మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో సహకార శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార రుణాల ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అర్హులైన సన్న, చిన్న కారు రైతులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీఓల ద్వారా సేవలందించాలన్నారు . ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సజావుగా జరిగేలా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షించాలని ఆయన కోరారు. ప్రస్తుత రబీ సీజన్లోt రానున్న ఖరీఫ్ సీజన్లో దాన్యానికి మద్దతు ధర వచ్చేలా మార్కెటింగ్ శాఖ



పర్యవేక్షణఉండాలన్నారు. అతి తక్కువ వడ్డీపై 9లక్షల నుండి 30లక్షల రూపాయలవరకు వివిధ రకాల రుణాలు సహకార బ్యాంకులు ఇస్తున్నాయని డివిజన్ సహాయ సహకార అధికారి కృష్ణనాయక్ తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ గ్రేడ్ ఒన్ కార్యదర్శి వెంకన్న, కేంద్రt సహకార బ్యాంకు మేనేజర్లు కె. అలివేలు, సుగుణకుమార్, సంఘాల సిఇఓల సంఘం జిల్లా అధ్యక్షుడు పడిగపాటి వెంకట్ రెడ్డి, సిఇఓలు వెంకట్ రెడ్డి, సతీష్, సైదులు, రోహిత్, ఎఇఓలు ఎండి.షఫీ, ఎ.సైదులునాయక్, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.

## చేర్మెన్ గా తిరిగి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వేణుధర్ రెడ్డి

మల్లేపల్లి, మే 07 (ప్రజాజ్యోతి): మల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్గా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సంఘ డైరెక్టర్లు కూడా తమ పదవులను చేపట్టారు.గత రెండు నెలల క్రితం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాలను ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై పాలకవర్గాలు హైకోర్టును ఆశ్రయించగా, పాత కార్యవర్గాలను యథావిధిగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు ఉత్తర్వుల మేరకు




మల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత పాలకవర్గం తిరిగి బాధ్యతలు చేపట్టింది. అనంతరం చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సకాలంలో కాంటాలు వేసి, కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ తిరుపతి రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కార్యాలయ సిబ్బంది, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కంపెనీల పేరున వెంచర్ మంజూరి అయిన ఉత్తర్వులు

**గ్రామపంచాయతీ జారీ చేసిన నోటీసు**

**డిటిసిపి చరిత్రలో అయిన మొదటి వెంచర్**

**ఒక్కరు కాదు నాలుగు కంపెనీలు**

**అక్రమ వెంచర్ పై యదేచ్ఛగా అబద్ధాలు**

**ఆధారాలు ఇవ్వకుండా దాగుడుమూతలు**

**600 మంది అమాయకుల నుండి రూ.100 కోట్లు స్వాహా**

రాజాపేట, మే 6 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో మూడు కంపెనీల పేర్లతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని 600 ప్లాట్లు చేసి అమాయకుల నుండి 100 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి మోసం చేసినారు. గత నెల 21వ తేదీ సంబంధిత వ్యక్తులమని చెబుతూ మీడియా ముందుకు వచ్చిన పలువురు ఎలాంటి పత్రాలు చూపకుండా మాట్లాడడంతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ వెంచర్ కొనసాగుతున్నట్లు అందరూ నిర్ధారించుకున్నారు. 600 ప్లాట్లను విక్రయించి సుమారు 100 కోట్ల రూపాయలు కాజేసినట్లు దీంతో సొంత ఇంటి కల నెరవేరేందుకు నానా తిప్పలు పడి డబ్బులు చెల్లించిన 600 కుటుంబాలు రోడ్డున పడినట్లు అర్థమవుతుంది. కాగా చల్లూరు అక్రమ క్రషర్ వెంచర్లపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

రోడ్డున పడ్డ 600 మంది పేదలు :

రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో ప్లాట్లు కొనుగోలు చేసారు.ఈ లేఅవుట్ మొత్తం సుమారు 70 ఎకరాలు 24 సెంట్ల విస్తీర్ణంలో ఉండగా, 322/4/జె ఏ /7, 322/4/జె ఏ /8, 322/4/జె ఏ /9, 322/4, 211/322/4/సి హెచ్ ఏ , 55, 56, 32/ఏ 27, 30/ఏ /2, 207, 322/4. సర్వే నెంబర్లలో విస్తరించి ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇట్టి అక్రమ లే అవుటు పూర్తి విచారణ అనంతరం 24 జనవరి 2026 టి ఎల్ పి నెంబర్ 112/2019 హెచ్. లేఅవుట్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్టులో శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్, ఆర్.ఆర్ హై ఎనర్జెటిక్స్ లిమిటెడ్, శ్రీకర్ హోమ్స్ సంస్థలు, సిహెచ్ శ్రీకృష్ణ రాజేశ్వరి లు భాగస్వామ్యంగా ఉన్నట్లు సమాచారం.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 నిబంధనలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లేఅవుట్ అమలు చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచనలు జారీ చేశారు. గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు జారీ చేసినప్పటికీ సంబంధిత నాలుగు కంపెనీల వారు స్పందించలేదు.


గ్రామ పంచాయతి కార్యాలయం :: చల్లూరు
మండలం: రాజాపేట
జిల్లా: యాదాద్రి భువనగిరి

అనుమతి లేని ప్లాట్ల విక్రయం.....

రాజ పేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో గల అక్రమ వెంచర్ల లోని ప్లాట్లను ప్రభుత్వ అనుమతి లేకపోయినప్పటికీ విక్రయిస్తున్నారు. చల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి గత ఏడాది మార్చి 20వ తేదీన జారీ చేసిన నోటీసు ప్రకారం 32 సర్వేనెంబర్ లో గల శ్రీకర హోమ్స్, డెవలప్మెంట్ కంపెనీ, శ్రీని డెవలపర్స్, శ్రీ కన్స్ట్రక్షన్స్, సిహెచ్ శ్రీకృష్ణ రాజేశ్వరి లు లేఅవుట్ రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున రెన్యువల్ చేసుకోవాలని కోరారు. కాగా ఇప్పటివరకు సదరు లేఅవుట్ నిర్వాహకులు నోటీసును అందుకొని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్లాట్ల విక్రయాన్ని అక్రమ పద్ధతిలో చేస్తూ అమాయకులైన వారిని మోసం చేస్తూ వస్తున్నారు. ఈ విషయంపై సదరు లేఅవుట్ నిర్వాహకులు తప్పుడు ప్రచారం చేస్తూ అనుమతులు ఉన్నాయంటూ ప్లాట్లు కొనే వారిని మోసం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించకపోతే మరికొందరు అమాయకులు ఆర్థికంగా నష్టపోనున్నారు.

### అల్లూరి పోరాటస్ఫూర్తితో

# మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ పిలుపు
- అల్లూరి పోరాటస్ఫూర్తితో మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి
- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ పిలుపు



**సిరికొండ (ప్రజా జ్యోతి)మే 7** సిరికొండ మండలం లోని గడ్కల్ గ్రామం లో ఉన్న అల్లూరి సీతారామరాజు 102 వ, వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గురువారం నాడు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ - పివైఎల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు దేశ స్వాతంత్ర పోరాటం లో విరోచిత పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు రవి అస్తమించని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించాడు అన్నారు. ఆయన మన్నెంలో గిరిజనుల ఉక్కుమనుషులుగా మార్చి పోరాటానికి నాయకత్వం వహించాడు అన్నారు. ప్రజలకు నాయకత్వం వహించి విరోచ్చితంగా పోరాడాడు అన్నారు. నేడు యువత యువకిషోరాలు అల్లూరి, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఆదర్శంగా తీసుకొని అలోచించాల్సిన అవసరం ఉంది అన్నారు. మత ఉన్మాదం తలకేక్కిన బిజెపి, మోడీ, అమిత్ షాలు దేశంలో విధ్వంసం చేస్తు ప్రజల్లో అల్లర్లు సృష్టిస్తారు అన్నారు. యువతకు ఉద్యోగాలు లేవు, ప్రజల సమస్యలు పరిస్కారం చేసింది లేదు కేవలం ఉద్రిక్తతలు మాత్రం పెంచి పోసిస్తున్నారు అన్నారు. యువత, ప్రజలు మోడీ చేస్తున్న కుట్రలను ఎదురకోవాలని, వాటికీ వ్యతిరేకంగా పోరాడాలన్నారు కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్, డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, ఎం సాయిరెడ్డి, బి కిషోర్, మండల నాయకులు ఎం నారగౌడ్, ఎం లింబాద్రి, ఎస్ కిశోర్, జి బబ్లు, టి గంగాధర్తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు పశుగ్రాసం అందించిన పిట్లం అశోక్

- మానవత్వం చాటుకుంటున్న యువకులు పిట్లం అశోక్, శశికాంత్



**బాన్సువాడ ఆర్సి, మే 7, ప్రజా జ్యోతి** నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ తమ పనులతో బిజీగా గడుపుతున్న వేళ, కొందరు మాత్రం మానవత్వాన్ని నిలబెట్టే సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు. బీర్కూర్ గ్రామానికి చెందిన యువకుడు పిట్లం అశోక్ (బంగారం) తన సేవాభావంతో మరోసారి అందరి ప్రశంసలు అందుకున్నారు. కొద్ది రోజుల క్రితం బోధన్‌లోని ఏక చక్రేశ్వర గోశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 15 వేల గడ్డి కట్టలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన గురించి గోసేవకుడు సితలే రమేష్ ద్వారా తెలుసుకున్న పిట్లం అశోక్ వెంటనే స్పందించి మూగజీవాలకు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. గురువారం బీర్కూర్ గ్రామం నుంచి బోధన్ ఏక చక్రేశ్వర గోశాలకు సుమారు రూ.25 వేల విలువ చేసే 350 గడ్డి కట్టలను పంపించారు. ఈ సేవా కార్యక్రమంలో శశికాంత్ కూడా సహకారం అందించారు. మూగజీవాల పట్ల ప్రేమాభిమానాలు కలిగిన యువకుల సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోసేవకులు సితలే రమేష్, శశికాంత్, కిట్టు, మెకానిక్ నాగు, శేఖర్, జూకంటి మల్లేష్‌తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు. పిట్లం అశోక్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా

## కలిసిన నూతన జిల్లా అటవీ అధికారి

**కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి)** ఆసిఫాబాద్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారిగా నియమితులైన నీరజ్ కుమార్ టిబ్రీవల్, ఐఎఫ్ఎస్ గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.



### పోలీస్ కళాబృందం

## ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం





**కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో సామాజిక అవగాహన పెంపొందించేందుకు నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి గ్రామంలో సాయిబాబా టెంపుల్ ఆవరణలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశానుసారం, నసురుల్లాబాద్ సబ్-ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర పర్యవేక్షణలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రజలకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, హెల్మెట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం జిల్లాలో షీ టీమ్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, మహిళలపై జరిగే వేధింపులు లేదా నేరాలపై వెంటనే స్పందించాలని కోరారు. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ఆరోగ్య పరిరక్షణ కోసం తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి వారి బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా ప్రజలను ఆకట్టుకుంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఓ. గంగారాం, బాన్సువాడ షీ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొని పోలీస్ శాఖ చేపట్టిన ఈ చైతన్య కార్యక్రమాన్ని అభినందించారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం

- ఎస్సై అనిల్ కుమార్



**కామారెడ్డి ప్రతినిధి మే 7 (ప్రజా జ్యోతి)** మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో సుమారు గత 5 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఏ. శ్రీకాంత్ కానిస్టేబుల్-839, భిక్నూర్ పోలీస్ స్టేషన్ కు, ఎస్. రాజేశ్వరి -567, రాజాంపేట్ పోలీస్ స్టేషన్ కు,బి. ప్రకాష్ కానిస్టేబుల్-2512, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ కు,ఎ.సౌన్య-2699, రాజాంపేట్ పోలీస్ స్టేషన్ కు, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నుండి బదిలీ కావడం జరిగింది. బదిలీ పై వెళ్తున్న వారిని, గురువారం ఎస్సై అనిల్ కుమార్ మారియు పోలీస్ సిబ్బంది గణంగా చాలువ తో సన్మానించడము జరిగింది. పై వారందరూ బావిష్యత్తు లో మంచి స్థానానికి చేరుకోవాలని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ఇబ్బంది తెలపడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థులారా.. ప్రైవేట్ కాలేజీలతో జర పైలం!

- ర్యాంకుల పేరుతో మానసిక ఒత్తిడి.. ఫీజుల భారం.. - చిన్నారుల బాల్యాన్ని బంధిస్తున్న కార్పొరేట్ విద్యా వ్యవస్థ..




**ఎడపల్లి మే 7 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి ఫలితాలు వెలువడ్డకా ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులు, తల్లిదండ్రులపై వల విసురుతున్నాయి. "టాప్ ర్యాంకులు", "ఫ్రీ సీట్లు", "ఇంటిగ్రేటెడ్ కోచింగ్", "ఐఐటీ -- నీట్ గ్యారంటీ" అంటూ ఆకర్షణీయ ప్రకటనలతో విద్యార్థులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు మొదలుపెట్టాయి. కానీ ఈ ప్రకాశవంతమైన ప్రకటనల వెనుక విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి, భారీ ఫీజుల భారం, స్వేచ్ఛ కోల్పోవడం వంటి చేదు నిజాలు దాగి ఉన్నాయని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

**ర్యాంకుల రేసులో బాల్యం బలి..**

ఉదయం నుంచి రాత్రివరకు తరగతులు, స్టడీ అవర్స్, పరీక్షలు, మార్కుల ఒత్తిడితో విద్యార్థుల జీవితాలు యాంత్రికంగా మారిపోతున్నాయి. ఆటలు, పాటలు, కళలు, కుటుంబంతో గడిపే సమయం లేకుండా చాలామంది పిల్లలు ఒత్తిడికి గురవుతున్నారు. కొంతమంది విద్యార్థులు ఆందోళన, నిద్రలేమి, నిరాశ వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

**ఫీజుల పేరుతో దోపిడీ..**

"ఫ్రీ అడ్మిషన్" అంటూ ప్రచారం చేసినా తర్వాత ట్యూషన్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, మెటీరియల్ ఛార్జీలు, ప్రత్యేక కోచింగ్ పేర్లతో లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసి పిల్లలను కార్పొరేట్ కాలేజీల్లో చేర్పిస్తున్న పరిస్థితి నెలకొంది.

**చదువు మాత్రమే కాదు.. వ్యక్తిత్వ వికాసం కూడా ముఖ్యం..**

విద్యార్థులు కేవలం మార్కుల యంత్రాలుగా మారకూడదని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల ఆసక్తులు, ప్రతిభ, మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని కాలేజీలను ఎంపిక చేయాలని చెబుతున్నారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, సామాజిక అవగాహన కూడా భవిష్యత్తుకు అవసరమని గుర్తుచేస్తున్నారు.

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి..**

కాలేజీ ఎంపికలో ప్రకటనలు, ర్యాంకుల మాయలో పడకుండా ఆ సంస్థ గత ఫలితాలు, బోధనా విధానం, ఫీజుల నిర్మాణం, హాస్టల్ పరిస్థితులు, విద్యార్థులపై ఒత్తిడి వంటి అంశాలను పరిశీలించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల ఇష్టాన్ని గౌరవించి, వారి మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యతగా పేర్కొంటున్నారు.

**విద్యార్థులకు సూచనలు..**

ప్రకటనలు చూసి వెంటనే నిర్ణయం తీసుకోవద్దు.
మీకు ఇష్టమైన కోర్సు ఏదో ముందుగా తెలుసుకోండి.
అధిక ఒత్తిడి ఉన్న కాలేజీలపై పూర్తి సమాచారం సేకరించండి.
చదువుతో పాటు ఆరోగ్యం, నిద్ర, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వండి.
మీ ప్రతిభను గుర్తించే విద్యాసంస్థను ఎంపిక చేసుకోండి.
"జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటేనే భవిష్యత్తు బంగారం".
పదవ తరగతి తర్వాత తీసుకునే నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును మలుస్తుంది. కాబట్టి తల్లిదండ్రులు, విద్యార్థులు ఆకర్షణీయ ప్రకటనలకు కాకుండా నాణ్యమైన విద్య, మానవీయ వాతావరణం, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాలేజీలను ఎంపిక చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో జిల్లా యువజన

# క్రీడా శాఖ టాస్క్ సౌజన్యంతో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

- ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాఆర్ భూపతి రెడ్డి
- నిరుద్యోగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- 71 కంపెనీల ద్వారా 5,500 ఉద్యోగాలకు జాబ్ మేళా
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగులు
- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి
- నైపుణ్యాలు పెంపొందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు








**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి )మే 7** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో టాస్క్ (రాూాఖ),ఐజుజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. గురువారం స్థానిక శ్రీరామ గార్డెన్ లో నిర్వహించిన జాబ్ మేళాకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు ప్రసంగించారు. అటు విభాగాల వారిగా ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించి ప్రారంభించారు. సంబంధిత ప్రతినిధులు అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో నిరుద్యోగు అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకు గాను స్కిల్ యూనివర్సిటీని సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ లో ఇంత పెద్ద స్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇందులో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపిక కాబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డివైఎస్ఓ పవన్ కుమార్ , ఆయా కంపెనీలు ,టాస్క్,డిట్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్,ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ బాల్ రాజు, చిన్నా రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు హన్మండ్లు,రాంచందర్ గౌడ్, సంతోష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, విశేషంగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందిపేట్‌లో భారీ వర్షం

- ఆందోళనలో రైతులు



**(నందిపేట్ ప్రజా జ్యోతి)** నందిపేట్‌లో గురువారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. భారీ వానతో ప్రధాన రహదారులు పూర్తిగా జలమయం అయ్యాయి. రహదారులపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు హెడ్‌లైట్లు ఆన్ చేసి నెమ్మదిగా ప్రయాణించారు. పలుచోట్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. అయితే రైతులు ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం కారణంగా పంట నష్టపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి) :** వేసవి తీవ్రత అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు గ్రామ సర్పంచ్



కుర్లెపు గంగాధర్ గురువారం పని ప్రదేశంలో పనులు చేస్తున్నా కూలీలకు మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలు ఎంతో కష్టపడి ఎండలో ఉపాధి పనులు చేస్తున్నారని వారి దహర్తిని తీర్చడానికి, వడదెబ్బ బారిన పడకుండా పని ప్రదేశంలో కూలీలకు ఉపశమనం కలిగించేందుకు తాము వారికి మజ్జిగను అందజేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా శరత్ రెడ్డి



**ప్రజా జ్యోతి బోధన్. మే 7..** బోధన మున్సిపల్ కౌన్సిల్లో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డిసిసి అధ్యక్షులు కే నాగేష్ రెడ్డి వెల్లడించారు. పోతన పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్ కౌన్సిలర్ శరత్ రెడ్డి కౌన్సిలర్లు కలిసి. మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్ కు అధికారిక లేక అందజేశారు ఈ కార్యక్రమంలో అంకుదాము రవి రామరాజు జహీర్ హనీష్ డబ్బు ఇమ్రాన్ శ్రీకాంత్ సత్యం తదితరులు పాల్గొన్నారు.



### కోటగిరి మండల కేంద్రంలో

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోటగిరి, మే 7, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి లో నివసిస్తున్న రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన నల్ల సాయిలు ( బంక్ సాయిలు) కుటుంబానికి గ్రామ పెద్దలు,మిత్ర బృందం బ్రాహ్మణ గల్లీ యువత కలసి 68,850 రూపాయలను ఆర్థిక సాయం అందించి మానవత దృక్పథాన్ని చాటుకున్నారు. సాయిలు కుటుంబానికి అన్ని వేళాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజు మహారాజ్, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, తెల్ల రవి కుమార్, కప్ప సంతోష్, కోయిగూర్ శ్రీనివాస్, కమ్మరి గగన్, వడ్ల రాజు, నాగభూషణం, అరుణ్ గౌడ్, యోగేష్, నరేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ధ్యేయం

- మే 10న ఫేరేడ్ గ్రౌండ్‌కు భారీగా తరలిరండి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 07:** సికింద్రాబాద్ ఫేరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 10న నిర్వహించనున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్, తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం తూప్రాన్‌లోని మమత మినీ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించారు. సభ విజయవంతానికి కార్యాచరణ రూపొందిస్తూ తూప్రాన్ మున్సిపల్ కేంద్రం నుంచి 1000 మందికి పైగా కార్యకర్తలను తరలించేందుకు గ్రామ గ్రామానికి వాహనాలు, బస్సుల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ నాయకత్వం అవసరమని, భారీ సంఖ్యలో బీజేపీ అభిమానులు, కార్యకర్తలు, యువత సభకు తరలివచ్చి మోడీ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోతరాజు శరత్, రమేష్ గౌడ్, సంపత్ గౌడ్, సాయిబాబా, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే లక్ష్యంగా రాజన్న ఫౌండేషన్ సేవా కార్యక్రమం

- తల్లి బిడ్డ ఆరోగ్యానికి రాజన్న ఫౌండేషన్ భరోసా
- వేలాది గర్భిణీలకు పోషకాహారం అందిస్తున్న ఆవుల రాజిరెడ్డి









**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 07:**వెల్దుర్తి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ప్రోటీన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్లు, పోషకాహార టానికులు అందజేశారు. ఇందులో బాగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడనే ఆలోచనతో రాజన్న ఫౌండేషన్ ద్వారా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా మూడు నెలల నుంచి ఏడు నెలల గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా "రాజన్న కిట్లు" అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 12,000 మంది గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లు పంపిణీ చేస్తూ, దాదాపు రూ.1 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు.గర్భిణీ స్త్రీలకు బలమైన పోషకాహారం అందించి తల్లి -- శిశువు ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఇది పూర్తిగా రాజకీయాలకు అతీతమైన సేవా కార్యక్రమమని రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నాయకులు తలారి మల్లేష్, నంబూద్రి, కృష్ణ గౌడ్,ఆవుసుల మల్లేష్, ఇతర గ్రామ సర్పంచులు, గర్భిణీ స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలుపులో డ్రైవర్‌కు తప్పని తిప్పలు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణ ప్రయాణ ప్రాంగణం నుండి బయటకు వచ్చే దారిలో ఉన్న మసీదు మలుపు.. ఆర్టీసీ డ్రైవర్లకు నిత్యం 'అగ్నిపరీక్ష'గా మారుతుంది. మలుపు మీద అడ్డగోలుగా నిలుపుతున్న ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల వల్ల బస్సులు మలుపు తిరగలేక డ్రైవర్లు నానా అవస్థలు పడుతున్నారు. పురపాలక అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమని ఆర్టీసీ నిర్వాహక సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. మరోవైపు, ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన పోలీసు విశ్రాంతి గది నిరుపయోగంగా మారి, ప్రకటనలు, సంతాప ఫ్లెక్సీలకు నిలయంగా మారింది. నిఘా ఉండాల్సిన చోట పోస్టర్లు దర్శనమిస్తుండటంతో వాహనదారులు రోడ్డునే పార్కింగ్ స్థలంగా మార్చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ గజిబిజిని తొలగించాలని ఆర్టీసీ డ్రైవర్లు, ప్రయాణికులు కోరుతున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ

- ప్రతి గింజ కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించిన ఆర్డిఓ జై చంద్రారెడ్డి



**మనోహరాబాద్, మే 07 (ప్రజా జ్యోతి)** మండలంలోని దండుపల్లి వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, గురువారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని ఆర్డీవో జయచంద్ర రెడ్డి అన్నారు.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రం వద్ద అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వడ్లు కోసిన వెంటనే ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలనే అమ్మకాలు చేయాలని దళారులను నమ్మి మోసపోవద్దని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి తెలిపారు. ఆర్డీవో వెంట పి ఏ సి ఎస్ అధికారులు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**చిన్నకోదూరు, మే07,** ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి మేడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాకాల శ్రీధర్ రెడ్డి (45) శుక్రవారం నాడు ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ న భ్యులు సిద్దిపేటకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య,కుమారుడు ఉన్నారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## అంగన్వాడీ లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్

- అధికారుల ఆదేశాల మేరకే పంపింది - సర్పంచ్ పర్స దేవరాజ్



**దుబ్బాక ప్రతినిధి మే 07 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మండలం అచ్చుమాయపల్లి గ్రామంలో అంగన్వాడీ లబ్ధిదారులకు గురువారం టేక్ హోమ్ రేషన్ ను సర్పంచ్ పర్సదేవరాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడీ లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ అందించినట్లు తెలిపారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాతావరణంలో నెలకొన్న మార్పులతో రోజు వారి పనులు చేసుకునే వారు ఎండ తీవ్రంగా ఉన్నందున ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా అందించామన్నారు. తీవ్రమైన ఎండలకు బాలింతలు, గర్భిణీలు, చిన్నారుల బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమనుకుంటేనే బయటకు రావాలని, క్రమం తప్పకుండా మంచినీటిని తీసుకోవాలని ఆయన సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పోషక పదార్థాలు 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు అవసరమైన బాలా అమృతం, పాలను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక పదార్థాలు అందచేశారు. ఎండల వల్ల గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. పండ్లు పాలు జ్యూస్ తాగడం మంచిదని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంగన్వాడీ టీచర్ పద్మ, అంగన్వాడి హెల్పర్ పుష్ప , ఆశ కార్యకర్త పల్లవి గర్భిణీలు, బాలింత తల్లులు పాల్గొన్నారు.

## వడ్లు, మక్కజొన్నలు కొనాలని రోడ్డెక్కిన కామ్రేడ్లు, రైతులు

- సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా - గంటపాటు నిలిచిన వాహనాలు



**చేర్యాల, మే 7(ప్రజాజ్యోతి):** చేర్యాల వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటాన్ని నిరసిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు, మక్కజొన్నలు మార్కెట్‌కు తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులు గురువారం ఉదయం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముందు రైతులు బైఠాయించడంతో జాతీయ రహదారిపై వాహనాలుగంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. రైతులు ఆకలితో అలమటిస్తూ మార్కెట్లోనే పడిగాపులు కాస్తున్నా, కొనుగోళ్ల వేగవంతం చేయడంలో యంత్రాంగం విఫలమైందని మండిపడ్డారు.చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులతో చర్చలు జరిపి, ఫోన్ ద్వారా తహసీల్దార్ దిలీప్ నాయక్ మరియు ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడారు.రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో, సీపీఐ నాయకులు మరియు రైతులు తమ ఆందోళనను విరమించారు.

## మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- బీజేపీ రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్



**చేర్యాల, మే 07(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ధులు అధ్యక్షతన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత నరేంద్ర మోదీదేనని కొనియాడారు.ప్రపంచ దేశాల మధ్య భారతదేశ గౌరవాన్ని పెంచిన మోదీ పరిపాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అందుకే ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించిందని గుర్తుచేశారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బీజేపీ ప్రభంజనం కొనసాగుతోందని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ నెల 10న జరిగే సభకు చేర్యాల పట్టణంలోని అన్ని వార్డుల నుండి కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించి వార్డుల వారీగా బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, జిల్లా కార్యదర్శి గుర్జకుంట సర్పంచ్ కాశె ట్టి పాండు,ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి కాటన్ సురేందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉట్లపల్లి సురేష్, సీనియర్ నాయకులు ఎండి షాదుల్లా, పట్టణ నాయకులు బింగి శ్రీనివాస్, ఇప్పకాయల సత్యనారాయణ, బుధారి రవి, ఎండబట్ల కృష్ణ, వేములవాడ హరికృష్ణ, బూరగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తుదారులు తప్పనిసరిగా హాజరు కావాలి

- నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన
- ఎంపీడీవో గణేష్ రెడ్డి



**మిరుదొడ్డి, మే 7, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని మిరుదొడ్డి మండల ఎంపీడీవో గణేష్ రెడ్డి సూచించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణ సదుపాయాల కోసం ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన నేపథ్యంలో, వారి దరఖాస్తుల పరిశీలనతో పాటు ధ్రువపత్రాల ధృవీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం, అనగా 08-05-2026 న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మిరుదొడ్డి నందు జరుగుతుందని పేర్కొన్నారు.దరఖాస్తుదారులు తమతో పాటు దరఖాస్తు పత్రం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తదితర అవసరమైన అన్ని సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సంబంధిత పత్రాలు పూర్తిగా లేకపోతే దరఖాస్తు పరిశీలనలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి కార్యాలయానికి చేరుకుని ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ రుణ పథకాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్



**చేర్యాల,మే 7(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాత్రింబవళ్లు కష్టపడుతున్న హమాలీ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని, వారికి తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు.గురువారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంకట మావో సందర్శించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ.... హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి.ఏళ్ల తరబడి కష్టపడుతున్న హమాలీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందించాలన్నారు.ప్రతి కార్మికునికి ప్రమాద బీమా సౌకర్యంతో పాటు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలనీ తెలిపారు.హమాలీ కార్మికుల పిల్లల చదువుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలన్నారు.దేశ అభివృద్ధిలో మరియు ధాన్యం సేకరణ ప్రక్రియలో హమాలీ కార్మికుల పాత్ర గణనీయమైనదని,కానీ ప్రభుత్వం వారిని విస్మరించడం సరికాదని ఆయన విమర్శించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హమాలీలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కడారి నరేష్, జక్కు కనకయ్య, చిగుళ్ల నర్సయ్య, కడారి మల్లయ్య, భూమయ్య, మల్లయ్య, మండేపల్లి కిషన్, తాటికొండ సంపత్, బైకన బీరయ్య, అయ్యాలం, కోమినేని రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విద్యుత్ శాఖ జిల్లా అధికారి








**కొండపాక మే 7 (ప్రజా జ్యోతి):-** విద్యుత్ వినియోగాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా ఎస్ ఈ చంద్రమోహన్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ పై కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యుత్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తడిచేతులతో ఎలాంటి విద్యుత్తు పరికరాలను ముట్టుకోకూడదన్నారు. ఫీజులు వేసే సమయంలో సైతం జాగ్రత్తలు పాటించాలన్నారు. అడవి జంతువుల కోసం పంట చుట్టూ వేస్తున్న విద్యుత్తు వైర్లతో ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ కు సంబంధించిన అన్ని విషయాల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే రైతులు సోలార్ వైపు దృష్టి పెట్టాలని సూచించారు. సోలార్ పంపుసెట్ల కోసం ప్రభుత్వాలు సబ్సిడీ పై అందిస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ భాను ప్రకాష్ ఏఈ సత్యం వ్యవసాయ శాఖ జిల్లా అధికారి స్వరూప రాణి, ఏవో శివరామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు , అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోలార్ పంపుసెట్టును డెమో ప్రదర్శన ఇచ్చారు.

## నవాంద్గి సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి





**బషీరాబాద్ మే 07 ప్రజాజ్యోతి :** నవాంద్గి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి పాల్గొని రైతులకు అందుబాటులో ప్రభుత్వం మద్దతు ధరలతో ధాన్యం కొనుగోలు చేపడుతున్నమని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. బషీరాబాద్ మండల కేంద్రంలో నవాంద్గి సొసైటీ గోదంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ప్రజా ప్రతినిధులు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియకు పారదర్శంగా నిర్వహిస్తామని నిర్వహికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, డైరెక్టర్ అశోక్ గౌతం హనుమంత్ రెడ్డి, గోపాల్, సీఈఓ వెంకటయ్య, బ్యాంకు సిబ్బంది రాజశేఖర్ ,బందప్ప, ఫారుక్, తుకారం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ వర్ధంతి





**బషీరాబాద్ మే 7 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి సమాధి వద్దకు వెళ్లి సర్పంచ్ వెంకటేశ్ మహారాజ్ నరేష్ మహారాజ్ రాకేష్ మహారాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ ప్రజలకు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ టాకూర్ సాయిల్ గౌడ్ రాజన్న సంగమేష్, రాజు కులకర్ణ, రాఘవేందర్, సాబన్న, రాము,స్థానిక నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మే 10న ప్రధానమంత్రి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి



**కొడంగల్ మే 7 ప్రజాజ్యోతి :** కొడంగల్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎగ్జిక్యూటివ్ మేంబర్ పున్నం చంద్ లహోటి మండల అధ్యక్షుడు మురలీధర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల పదవ తేదీన హైదరాబాదులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ లో పాల్గొంటున్నారని ఈ యొక్క సభకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్ని రంగాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాశతో ఉన్నారని రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి జనరల్ సెక్రెటరీ మహేష్ బాబు సీనియర్ నాయకులు చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటితో భేటీ అయిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి,మే7.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సచివాలయంలో కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మహేంద్ర హిల్స్‌లో హౌసింగ్ బోర్డుకు చెందిన 18 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్ ఛార్జీల నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే డిఫెన్స్ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు చేసి, ఆ భూముల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తాం

- ముద్దం నర్సింహ యాదవ్





**బోయిన్ పల్లి,మే 07.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని రాజా రాజేశ్వరి నగర్‌లో గల హెచ్ ఏ ఎల్ పార్కులో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన నూతన జిమ్ పరికరాలను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇస్తూ పార్కుల్లో ఆధునిక సదుపాయాలు కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాంబాబు, బాబు, రాజ్‌కుమార్, మట్టి శ్రీను, పిట్ల రాజు, రాజు గౌడ్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, బుర్ర యాదగిరి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం







- ఆడబిడ్డ జన్మించిన అత్తారింటికి వెళ్లిన రూ 5016 ల సహాయం
- ఎంత కష్టమొచ్చినా కాలనీవాసులకు అండగా ఉంటా
- స్థానిక కౌన్సిలర్ బోయ అనిల్ కుమార్

**తాండూరు మే 7 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని ఆరవ నంబరు కౌన్సిలర్ బోయ అనిల్ కుమార్ ఆ వార్డు ప్రజలకు భరోసా కల్పించే ఓ మంచి కార్యక్రమానికి శ్రీకరం చుట్టారు. వార్డు కౌన్సిలర్ గా తనకు అవకాశం కల్పించండి మీకు అండగా ఉంటాను అన్న ఆ మాటకు కట్టుబడి నేడు నిజం చేసి ప్రజలకు భరోసా కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శవంతంగా నిలిచారు.తన ముద్దుల కూతురు చంద్రజ పేరుపైన చేపట్టిన ఈ కార్యక్రమంతో ఏ ఇంట్లో ఆడబిడ్డ జన్మించిన ఆ ఇంటికి తర్వాత సహాయక తన వంతు సహాయంగా రూ 5016 రూపాయల నగదు కానుకను అందించే కార్యక్రమాన్ని చేపట్టాడు. అదేవిధంగా వార్డులో బాల్యవివాహాలను నియంత్రించడం కోసం ఏ ఆడపడుచు వివాహం జరిగిన 18 సంవత్సరాలు నిండిన అనంతరమే వివాహం జరిపించే కార్యక్రమమే ఆడప డుచు వివాహానికి ఆర్థిక సహాయం రూ 5016 రూపాయలు అందుతుందన్నారు. ఇదంతా కూడా తన సొంత కుటుంబంగ భావించి ఆడపడుచులకు అన్నయ్యగా చేపట్టిన కార్యక్రమము అని చెప్పారు. తాజాగా ఆరవ నంబర్ వార్డుకు చెందిన గొల్ల నీరంజన్, గోవిందమ్మ దంపతుల కూతురు లావణ్య వివాహం జరిగింది. దీంతో పెళ్లి కానుకను పెళ్లికూతురు తల్లిదండ్రులకు రూ 5016 రూపాయలు అందించి ఆదర్శంగా నిలిచారు. అలాగే అదే వార్డుకు చెందిన బోయ వెంకటేష్, లక్ష్మి దంపతుల కూతురు నందిని వివాహ వేడుకలను పురస్కరించుకొని రూ 5016 రూపాయలను అందించి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తన పైన నమ్మకం పెట్టిన వార్డు ప్రజలకు అన్ని విధాలా అండగా ఉండడంతో పాటు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వాడు ప్రజలు పెళ్లికూతురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ ప్రతిపాదనను విరమించుకోవాలి

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** టికేఆర్ కమాన్ నుండి--ఓవైసీ జంక్షన్ మధ్య 200 అడుగుల రహదారి విస్తరణ ప్రతిపాదన ప్రస్తుతానికి విరామించుకోవాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినయ్ కృష్ణరెడ్డి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో టీకేఆర్ కమాన్ జంక్షన్ నుండి ఓవైసీ జంక్షన్ వరకు ప్రతిపాదిత 200 అడుగుల రహదారి విస్తరణ మరియు 6 లేన్ ఫ్లైఓవర్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణం వల్ల స్థానిక నివాసితులు తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో, ఆ ప్రతిపాదనను పునర్విచారించి విరామించుకోవాలని చేయాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతు ప్రతిపాదిత ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రస్తుత ఇన్నర్ రింగ్ రోడ్‌ను ఇరువైపులా 25 అడుగులు చొప్పున విస్తరించాలనుకోవడం వల్ల మార్గం వెంట ఉన్న వందలాది ఇళ్లకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.గతంలో 2004, 2007 సంవత్సరాల్లో జరిగిన 150 అడుగుల రహదారి విస్తరణలోనే అనేక కుటుంబాలు తమ ఇళ్లను పూర్తిగా లేదా భాగంగా కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు.అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో మా యొక్క ఇంటి స్థలాలు 200 గజాల స్థలం ఉంటే అప్పటి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 100 గజాలు మిగలడం జరిగింది అని, మళ్ళీ ప్రస్తుతం రోడ్డు విస్తరణ పేరిట ఉన్న ఇంటి స్థలం ఇచ్చి మేము ఎలా బ్రతకాలి అని అన్నారు.ప్రస్తుతం 200 అడుగుల విస్తరణ అమలు చేస్తే,ఇప్పటికే నష్టపోయిన కుటుంబాలు మరింత నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల్లో పోచమ్మగడ్డ, మారుతి నగర్, న్యూ మారుతి నగర్, కాటికొంకుంట, సత్యనగర్, మయూరిపురం కాలనీ, మారుతి నగర్ మందమల్లమ్మ వంటి కాలనీలు ఉన్నాయని, సుమారు 272 నుండి 300 ఇళ్లు ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రస్తుత 150 అడుగుల రహదారి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తోందని,సర్వీస్ రోడ్లు కూడా అందుబాటులో ఉన్నాయని, మిధాని డిపో నుండి మారుతి నగర్ వరకు ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మించబడిందని తెలిపారు.ఈ మార్గంలో పెద్దగా ట్రాఫిక్ సమస్యలు లేవని స్పష్టం చేశారు.ఇక్కడ ఉన్న 150 ఫీట్ల ఇన్నర్ రింగ్ రోడ్డు వల్ల భవిష్యత్తులో దాదాపు మరో 25 సంవత్సరాల వరకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు.ఇక్కడ ఫ్లైఓవర్ అవసరం లేదని అన్నారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు మేము వ్యతిరేకం కాదని, కానీ అవసరం ఉన్న చోట్లే ఫ్లైఓవర్లు నిర్మించాలని అన్నారు. బండ్లగూడ ఆనంద నగర్ చౌరస్తా, హస్తినాపురం చౌరస్తా వంటి తీవ్ర ట్రాఫిక్ సమస్యలున్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజల ఇళ్లు మరియు జీవనోపాధిని కాపాడే దృష్ట్యా 200 అడుగుల రహదారి విస్తరణ ప్రతిపాదనను వెంటనే పునర్విచారించలని ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు కమిషనర్ గారిని కోరారు.

అనంతరం కమీషనర్ గారు మాట్లాడుతూ అధికారులచే మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి తగు నివేదిక తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో భారస నాయకులు రవి ముదిరాజ్, చలమల యాదిరెడ్డి,శ్రీనాథ్,కనకేష్ కాలనీవాసులు ఐనవరత్నం, నర్సింహ చారి,జగదీశ్,శ్యామ్,శ్రీనివాస్ సాగర్,సుఖ్ జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సమీర్, గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

- మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత - మల్లాపూర్ తండాలో శ్రీ వీరాంజనేయ స్వామి 8వ వార్షికోత్సవం
- భక్తులకు అన్నదానం చేసిన మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత







**కొత్తూర్ మే 07 (ప్రజాజ్యోతి) :** శ్రీ వీరాంజనేయ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి 8వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి, వార్డ్ సభ్యులు సునీత శంకర్,దశరథ్, జయేందర్, రాజు, మురళి, భరత్, దయానంద్, శ్రీను, నరేష్, నరసింహ, శంకర్, మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్..

- నిన్నటితో ముగిసిన పాలకవర్గం పదవీకాలం..
- రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ తోపాటు నాలుగు మునిసిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన



**కొత్తూర్ మే 07 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్, సిద్దిపేట, అచ్చంపేట, జడ్చర్ల, నకిరేకల్, కొత్తూరు మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో కమిషనర్ అండ్ డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టీకే శ్రీదేవి (ఐఏఎస్) ప్రత్యేక అధికారులను నియమించింది. కొత్తూరు మున్సిపాలిటీకి సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్ ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీటికి ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ మున్సిపాలిటీలు కొనసాగనున్నాయి.

## అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం - పున్న గణేష్ నేత



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** రామకృష్ణపురం డివిజన్‌లో లక్ష్మీనగర్ కాలనీ రోడ్ నెం.1, ఎస్‌బీఐ కాలనీ రోడ్ నెం.4లో దెబ్బతిన్న రోడ్లను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత పరిశీలించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎంఎంసీ ఏఈ ప్రశాంతితో కలిసి సమస్యలను పరిశీలించి కొత్త సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపాలని కోరగా, వెంటనే పంపుతామని ఏఈ హామీ ఇచ్చారు. డివిజన్‌లోని అన్ని కాల నీల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పున్న గణేష్ నేత తెలిపారు.

## కుటుంబ కలహాలతో గృహిణి మృతి

**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** వనస్థలిపురం పరిధిలోని సాహెబ్‌నగర్‌లో గురువారం జరిగిన విషాద ఘటనలో ఈరమళ్ళ అరుణ (40) అనే గృహిణి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త రమేష్ ఊరికి వెళ్లడంపై మనస్థాపానికి గురైన అరుణ వీడియో కాల్‌లో మాట్లాడుతూనే ఈ ఘటనకు పాల్పడినట్లు సమాచారం. కుమారుడు విక్రాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



## పిల్ల పక్షులను సంరక్షిస్తున్న కౌన్సిలర్





**కొడంగల్ మే 07 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలోని మూడవ వార్డులో పిల్ల పక్షులకు ఆహారం అందిస్తూ అమ్మ లేని లోటును తీరుస్తున్నారు మూడవ వార్డు కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ తమ నివాసంలో గుడుపెట్టి సదుకుంటున్నా తల్లి పక్షి రెండు రోజుల క్రితం మరణించడంతో చిన్నగా ఉన్న పిల్లపక్షులు ఎగరలేని స్థితిలో ఉండి ఆహారం సేకరించలేని పరిస్థితి ఉండడంతో, పిల్ల పక్షులకు ఆహారం ఇబ్బంది అవుతుందని గ్రహించిన కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు వాటికి ఆహారం అందిస్తూ వాటిని కాపాడుకుంటున్నారు. పిల్ల పక్షులకు అమ్మలా సంరక్షించడం, వాటికి కావలసిన ఆహారాన్ని అందించడం ప్రకృతిలో ఒక అద్భుతమైన ప్రక్రియ. తల్లి పక్షులు తమ పిల్లలను కాపాడుకోవడానికి ఎంతో శ్రమపడతాయి కానీ ఆ తల్లి లేకపోవడంతో చిన్న పక్షులకు ఆకలి తీరుస్తూ అమ్మ ప్రేమను పంచుతున్నారు.

## గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం

- ఇముల నర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్
- నూతన బోరు మోటర్ ఏర్పాటు



**కొత్తూర్ మే 07 (ప్రజా జ్యోతి) :** గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఇముల నర్వలో జిపి నిధుల నుండి నూతన బోరు మోటర్ ను సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య ఉండొద్దని ఉద్దేశంతో బోరు మోటర్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరాజ్, సెక్రటరీ కృష్ణ కాంత్ రెడ్డి,వార్డ్ సభ్యులు కమ్మరి హైమావతి,బిచ్చ నాయక్, మాధవి బాబు ముదిరాజ్, సయ్యద్ రియాజ్, ప్రేమ్ కుమార్, లక్ష్మి,ముఖిత్, మంజుల,సాలి, రాజేందర్,పెంట నోళ్ళ రవికుమార్,సునీత భూషణ్, కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన

- బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలి కుమ్మరి జితేందర్



**శేరిలింగంపల్లి, మే 07 (ప్రజాజ్యోతి) :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ హైదరాబాద్ పర్యటనకు విచేస్తున్న సందర్భంగా, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో, శేరిలింగంపల్లి అసెంబ్లీ, హాఫీజ్ పేట్ డివిజన్ ప్రకాశ్ నగర్,వినాయక్ నగర్ లోని కూరగాయల మార్కెట్‌లో, బస్తీలోకారపత్రాలు ప్రతీ ఒక్కరికి ఇచ్చి, మే 10వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు, సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగసభలో పాల్గొనాల్సిందిగా, కాలనీ వాసులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,డివిజన్ బీజేపీ నాయకులు కృష్ణంరాజు, డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేపీ నాయకులు బాలు,హరీష్,ఇతరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధిత కుటుంబానికి సీఎం ఆర్థిక సహాయం అందజేత

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**బోయిన్ పల్లి, మే7 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్-5కు చెందిన దుర్గాప్రసాద్ కుమారుడు అనీష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా రూ.25 వేల ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆకుల నరసయ్య

కరీంనగర్ టౌన్, మే 7 (ప్రజాజ్యోతి )

కరీంనగర్ జిల్లాకు చెందిన ఆకుల నర్సయ్య రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి సహకార రంగం, స్థానిక సంస్థల్లో విశేష అనుభవం సంపాదించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించింది. 1970లో సుల్తానాబాద్‌లో రాజమల్లు, మల్లమ్మ దంపతులకు జన్మించిన నరసయ్య ఇంటర్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1982లో రాజకీయాల్లోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీ, లో చేరారు. యువత నాయకుడిగా చురుకుగా వ్యవహరించిన ఆయన, అనంతరం సుల్తానాబాద్ మండల టిడిపి అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో సుల్తానాబాద్ సింగిల్ విండో డైరెక్టర్, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన నరసయ్య, 2005లో అదే సహకార సంఘానికి చైర్మన్‌గా సేవలందించారు. రైతు సమస్యలపై లోతైన అవగాహనతో సహకార రంగంలో అనేక సేవలు అందించి రైతు నేతగా గుర్తింపు పొందారు. 2005లో కరీంనగర్ కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన కుటుంబం తరువాత స్థానిక రాజకీయాల్లో మరింత బలపడింది. 2019లో ఆయన సతీమణి ఆకుల నర్మద ఇండిపెండెంట్ కార్పొరేటర్‌గా విజయం సాధించారు. అనంతరం 2026లో కాంగ్రెస్ పార్టీ తరఫున మరోసారి కార్పొరేటర్‌గా గెలుపొందారు. ఇటీవల కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా కూడా పోటీ చేశారు.నరసయ్య కుటుంబానికి రాజకీయంగా మంచి గుర్తింపు ఉంది. ఆయన భార్య ఆకుల నర్మదతో పాటు కుమారుడు జశ్వంత్ పటేల్, కుమార్తె సహస్ర పటేల్ ఉన్నారు.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నరసయ్య రైతుల కష్టాలను దగ్గరగా చూసిన నాయకుడిగా పేరుగాంచారు. సహకార సంఘాల్లో పనిచేసిన అనుభవంతో రైతు సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేతగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయనకు మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## పేరుకే కొనుగోలు కేంద్రాలా!

### ధాన్యం కొనుగోలు చేసేదేప్పుడు ఫోటోలకు ఫోజులు తప్ప రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్న బీజేపీ దళిత్ మోర్చా నాయకులు హరీష్

ఇల్లంతకుంట మే 7(ప్రజజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించారని, ఇప్పటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం వేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రాశులు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి



వేములవాడ, మే 7, ప్రజాజ్యోతి:

ఆసియా ఖండంలో మొట్ట మొద టి నోబెల్ ప్రైజ్ గ్రహీత విశ్వకవి జనగణమన రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి. ఆయన ఏడవ తేదీ మే నెల 1861 లో కొలకత్తాలోని ప్రసిద్ధ కుటుంబంలో దేవేంద్రనాథ్ ఠాగూర్ శారదా దేవిలకు జన్మించారు చిన్నతనం నుంచే ప్రకృతిని ప్రేమిస్తూ ఎనిమిది సంవత్సరల వయసులోనే పద్యాలు రాయడం ప్రారంభించారు కవిత్వం చిన్న కథలు నవలలు నాటకాలు పెయింటింగ్స్ లలో అద్భుత ప్రతిభ కనబరిచారు ఆయన రాసిన ది కాబూలీవాలా ది పోస్ట్ మాస్టర్ గరే బైరే కథలు ఎంతో ప్రసిద్ధి చెందాయి బెంగాల్లో రచయితలలో అగ్రగన్యుడిగా పేరు సంపాదించినారు 1913లో గీతాంజలి కవిత సంపుటికి నోబెల్ బహుమతి లభించింది జలియన్వాలాబాగ్ దురాగతానికి నిరసనగా బ్రిటిష్ వారు ఇచ్చిన నైట్ వుడ్ బిరుదు ను తిరస్కరించారు విశ్వ భారతి శాంతి నికేతన్ విద్యాలయం స్థాపించి ఆధునిక విద్యను కలలను నిలవించి విద్యాలయాలు నెలకొల్పారు పకృతి ప్రేమికుడిగా మానవతవాదిగా కళాకారుడిగా ఆయన రచనలు ఎప్పటికి నిలిచిపోతాయి ఆయన 7 ఆగస్టు 1941 రోజున మరణించారు అతనికి స్వతంత్ర సమరయోధులు అయినా తనకు భారతజాతి ప్రగాఢ నివాళులు అర్పిస్తుంది జనగణమన అనే గేయం ద్వారా భారతజాతిని మేల్కొల్పారు.

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ఇల్లంతాకుంట మే 7(ప్రజజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం స్థానిక సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి కాలం మండుతున్న ఎండల దృష్ట్యా గ్రామ పంచాయతీ కి వచ్చే ప్రజలకు, అధికారులకు,బాటసారులకు దాహార్తి ని తీర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.



# కరీంనగర్‌లో హైటెన్షన్..

- బీజేపీ, బీఆర్ఎస్ ఘర్షణలతో నగరం ఉద్రిక్తం
- వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి
- బీజేపీ శ్రేణుల ఆగ్రహం.. గంగుల క్యాంప్ ఆఫీస్ ముట్టడి
- కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేసిన బిజెపి నాయకులు
- బి జె పి ఆఫీస్ ను ప్రతి దాడిని యత్నించిన బిఆర్ ఎస్ నాయకులు
- ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



కరీంనగర్ బ్యూరో, మే 7 (ప్రజాజ్యోతి ):

బండి సంజయ్ కుమార్ పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన తీవ్ర వ్యాఖ్యలతో కరీంనగర్ రాజకీయాలు ఒక్కసారిగా మంటలు రేపాయి. పరస్పర ఆరోపణలు, నిరసనలు, దాడులు, రాళ్లదాడులు, లాఠీచార్జ్‌లతో నగరంలో ఉద్రిక్త



పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు రోడ్లపైకి రావడంతో కరీంనగర్ ప్రధాన వీధులు యుద్ధ వాతావరణాన్ని తలపించాయి.

**కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలతో మొదలైన వివాదం:**

కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బండి సంజయ్‌కు డ్రగ్స్ అలవాటు ఉందని, తంబాకులో డ్రగ్స్ కలిపి తీసుకోవడం వల్లే ఆయనకు బట్టతల వచ్చిందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం తమకూ వస్తుందని, కేటీఆర్‌పై విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.అదేవిధంగా డ్రగ్స్ పరీక్షలకు తాము సిద్ధమని, కేటీఆర్‌ను తీసుకొస్తానని, బండి సంజయ్ కూడా పరీక్షలకు రావాలని సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి.

**బీజేపీ శ్రేణుల ఆగ్రహం.. గంగుల క్యాంప్**

**ఆఫీస్ ముట్టడి:**

కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు భారీగా గుమిగూడి గంగుల కుమార్ అధికారిక క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. "బండి సంజయ్‌కు క్షమాపణ చెప్పాలి" అంటూ నినాదాలు చేశారు.

ఈ క్రమంలో కార్యాలయం వద్ద ఉద్రిక్తతలు నెలకొనగా, అక్కడికి మీడియా సమావేశానికి



వచ్చిన కౌశిక్ రెడ్డి వాహనంపై కొందరు బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ దాడిలో కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. క్యాంప్ కార్యాలయంలోని ఫర్నిచర్ కూడా ధ్వంసమైనట్లు సమాచారం.

**"నాపై హత్యాయత్నం చేశారు" : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపణ**

ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, తనపై పక్కా ప్రణాళికతో హత్యాయత్నం జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ నాయకత్వం ప్రేరేపణతోనే దాడి జరిగిందని విమర్శించారు. తనను భయపెట్టే ప్రయత్నాలు చేస్తే వెనక్కి తగ్గేది లేదని ప్రకటించారు.

**పోలీసులు రంగంలోకి.. లాఠీచార్జ్:**

పరిస్థితి అదుపుతప్పుతుండటంతో పోలీసులు భారీగా మోహరించారు. బీజేపీ కార్యకర్తలను అడ్డుకునే క్రమంలో పోలీసులు లాఠీచార్జ్



చేయాల్సి వచ్చింది. తోపులాటలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. నగరంలోని కీలక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు మోహరించి నిఘా పెంచారు.

**బి జె పి దాడి తో బీఆర్ఎస్ శ్రేణుల ప్రతిదాడి కి పిలుపు:**

తమ క్యాంప్ కార్యాలయంపై దాడికి నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు కూడా పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చాయి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిలుపుతో వందలాది మంది కార్యకర్తలు కరీంనగర్ బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు.

"బండి సంజయ్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ బారికేడ్లను దాటేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య రాళ్లదాడులు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు మరోసారి లాఠీచార్జ్ చేశారు.

**నగరంలో ఉద్రిక్త వాతావరణం:**

ఘర్షణల నేపథ్యంలో కరీంనగర్ నగరంలో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ముఖ్య కూడళ్ల వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీపీ గౌస్ ఆలం పర్యవేక్షణలో ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం:**

కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ఇప్పుడు వీధి ఘర్షణలకు దారితీయడంతో కరీంనగర్ రాజకీయాలు హైటెన్షన్‌గా మారాయి. ఇరు పార్టీల శ్రేణులు పరస్పరం ఎదురెదురుగా నిలవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజలు మాత్రం నగరంలో నెలకొన్న ఉద్రిక్తతలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎం.ఎల్.ఏ గంగుల క్యాంప్ ఆఫీస్ పై బీజేపీ దాడిని ఖండించిన సి పి ఐ :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బిజెపి నాయకులు కర్రలతో దాడి చేయడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

బిఆర్ఎస్ నాయకులు ఎంపీ బండి సంజయ్ పై చేసిన విమర్శలపై బీజేపీ నాయకులు ప్రతి విమర్శ చేయకుండా,వారికి సమాధానం చెప్పలేక సహనం కోల్పోయి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై,గంగుల కమలాకర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంపై బిజెపి నాయకులు కర్రలతో దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సిగ్గుచేటని,బాధ్యత గల ఎంపీ,కేంద్రమంత్రి బండి సంజయ్ తనను విమర్శిస్తే దాడులు చేయాలని వారి కార్యకర్తలకు ఏమైనా శిక్షణ ఇస్తున్నారా అనేది అనుమానంగా ఉందని, ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ను దాడులతో అల్లర్లు లేపి శాంతియుత వాతావరణం లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దాడి జరిగింది బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అని చూడకుండా ఆ క్యాంప్ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయమని చూడకుండా దాడికి పాల్పడ్డారు.దాడి చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు దాడి చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచండి

### మిల్లర్లు వేగంగా అన్లోడ్ చేసుకోవాలి

### రానున్న 15 రోజులు అప్రమత్తంగా ఉండాలి

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

కరీంనగర్ బ్యూరో, మే 7( ప్రజాజ్యోతి ):

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, రానున్న 15 రోజులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లర్లు వేగవంతంగా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలనిరాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారు






లను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో పెద్ద మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రాల్లో ముందు నుంచే సిద్ధమవ్వాలని అన్నారు. సమస్య ఎక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లు పై ముందుగా దృష్టి సారించాలని తెలిపారు. స్థానిక హమాలీలకు ప్రాధాన్యత ఇస్తూ వారితో మాట్లాడి హమాలీ కొరత పరిష్కరించాలని తెలిపారు. అవసరమైతే నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల నుండి హమాలీలను మాట్లాడుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వారికి ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అందించాలని అన్నారు. ధాన్యం రవాణా కోసం మరో 200 అదనపు వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొన్న ధాన్యాన్ని వెంటనే కేంద్రాల నుండి మిల్లులు, స్టోరేజీ కేంద్రాలకు తరలించాలని అన్నారు. మిల్లర్లకు అన్ని విధాలా సహకరిస్తామని, తాలు, తరుగు పేరుతో ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు పెట్టవద్దని అన్నారు. రైతులకు చెల్లింపు ప్రక్రియలో ఆలస్యం చేయవద్దని ఆదేశించారు. అన్ని శాఖలు మిషన్ మోడ్ లో పనిచేస్తూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ రానున్న 15 రోజులు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో టీం సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోళ్లు, రవాణా ప్రక్రియలో ఎక్కడా ఆలస్యం చేయవద్దని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర, రమేష్ బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ నగేష్

గంగాధర మే 07: (ప్రజా జ్యోతి):

మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు 108 మందికి సర్పంచ్ ముద్దం నగేష్ ప్రతి రోజూ తన సొంత ఖర్చుతో మజ్జిగ, మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ



చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యం లో కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు నగేష్ తెలిపారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఆయన కూలీలకు సూచించారు.

## పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

చొప్పదండి, మే 7 (ప్రజాజ్యోతి):

కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీజేవైఎం జిల్లా నాయకులు సంగ నరేష్ తీవ్రంగా మండిపడ్డారు. చొప్పదండిలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తన అహంకారాన్ని పక్కన పెట్టి, నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు.రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత దూషణలకు దిగడం కౌశిక్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే బిజెవైయం నాయకులు , కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కౌశిక్ రెడ్డి మాటల్లో కనీస రాజకీయ సంస్కారం లేదని, యువతకు ఆయన ఇచ్చే సందేశం ఇదేనా అని ప్రశ్నించారు.అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టకుండా, కేవలం వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో ఉండాలని ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే, జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి పర్యటనలను అడ్డుకుంటామని, తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



### 10న జరిగే బీజేపీ భారీ బహిరంగ

## సభను జయప్రదం చేయండి: రాఘవరావు



**సత్తుపల్లి మే07(ప్రజా జ్యోతి)** ఈ నెల10 ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం బిజెపి కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినారు.ప్రజాప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు, ఇప్పటికే పూర్తైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు దేశవ్యాప్తంగా ప్రజల అభిమానాన్ని పొందిన ప్రపంచ నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ ఈ సభకు హాజరవుతున్నారని తెలిపారు. అందువల్ల ఈ చారిత్రాత్మక సభకు ప్రజలంతా భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు హాజరుకావాలనుకునే వారికోసం సత్తుపల్లి నుంచి ప్రత్యేక వాహన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు రావాలనుకునే వారు వివరాల కోసం పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంద శివ యాదవ్, నాగమౌనిక, సాయి యాదవ్, సుబ్రమణ్యం, అశోక్, పెద్ది రాజు, ఎస్కే రహీమ్ తుల్ల, మన్నేని నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి ఆలయంలో

## ముప్పా దంపతులు ప్రత్యేక పూజలు



**సత్తుపల్లి మే07(ప్రజా జ్యోతి)** పట్టణ శివారులోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ ముప్పా విజయ్ బాబు, శ్రీ వల్లి దంపతుల పెళ్లిరోజు కావడంతో, అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం దంపతులను తీర్థ ప్రసాదాలతో అందజేసి, ఘనంగా సత్కరించారు. పుణ్య దంపతులకు అష్టైశ్వర్యాలు, ఆరోగ్యం,ప్రజలు ఇంకా మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు సకల సౌకర్యాలు కలగజేయాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్,మానసా నాని, ఆలయ కమిటీ సభ్యు లు ఇమ్మినేని శ్రీనివాస్,పోలిశెట్టి శివకుమార్,అశోక్, ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు ఉన్నారు.

## పంచాయతీకి శవ పేటిక బహూకరణ




**నేలకొండపల్లి, మే 7 ప్రజా జ్యోతి:** పంచాయతీ కి శవ పేటిక ను గ్రామానికి చెందిన విద్యుత్ సంస్థ డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు పంచాయతీ కి అందించారు. గురువారం కార్యాలయం లో సర్పంచ్ దీరావత్ ఆశోకరాణి ఆధ్వర్యంలో పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడారు..చివర మజీలీ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోటేశ్వరరావు శవ పేటిక ను ఉచితంగా అందించారని తెలిపారు. ఎవరి వద్ద చందాలు అడగకుండా... గ్రామస్తుల సౌకర్యార్థం పంచాయతీ కి కొనుగోలు చేసి అందించటం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధి కి చందాలు లేకుండా ప్రభుత్వం నిధులతో అన్ని-సౌకర్యాలు కల్పించే విధంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. "ఈ కార్యక్రమంలో రాజారాంపేట సొసైటీ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, రమణ, మోహాన్రావు. కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సోము తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించకుంటే

## 18 నుంచి నిరవధిక సమ్మె చేపడతాం

– వీవోఏల సంఘం జిల్లా నాయకురాలు పార్వతీబాయి



**నేలకొండపల్లి, మే 7 ప్రజా జ్యోతి:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని వీవోఏ ల సంఘం జేఏసీ జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి హెచ్చరించారు. నేలకొండపల్లి ఐకేపీ ఏపీయం కు గురువారం సమ్మె నోటీసు ను అందించారు. పెన్ డౌన్ కార్యక్రమం ప్రారంభించారు. కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... వీవోఏ లకు కనీస వేతనం రూ.20 వేల ను చెల్లించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అర్హత కలిగిన వారికి సీసీ లుగా పదోన్నతి కల్పించాలన్నారు. సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం రూ.20 లక్షలు, ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, 58 జీవో ను సవరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో ఈ నెల 18 నుంచి నిరవధిక సమ్మె ను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గుత్తికొండ రాణి, పి.శ్రీలక్ష్మి, సి.హెచ్.సుధారాణి, ఎస్.ఉమామహేశ్వరీ, బీ.రేణుక, సత్యవతి, ప్రమీలా, బాజా వనజ, కృష్ణకుమారి, శైలజ, సుజాత, కె.పుష్పావతి, మరియమ్మ, బందెల రూప, రాజ్యలక్ష్మి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ – ఎల్-3 దరఖాస్తుల పరిశీలనలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి

– నిర్మాణంలో ఉన్న 2బిహెచ్కే ఇళ్లపై సమగ్ర నివేదిక సమర్పించాలి – 2బిహెచ్కే, ప్రజా దర్బార్, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 2 బిహెచ్కే గృహాలు, ప్రజా దర్బార్ వినతులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో కలిసి 2బిహెచ్కే గృహాలు, ప్రజా దర్బార్ దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల అంశాలపై సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొదటి 7 క్లస్టర్లలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులలో 78 దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు అందలేదని, తదుపరి సమావేశం నాటికి వాటి పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.7 క్లస్టర్లలోని ఎల్-3 దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి, అర్హులుగా గుర్తించిన వారిని ఎల్-1 కేటగిరీకి మార్చాలని సూచించారు. ఎల్-3 వెరిఫికేషన్ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఒకే ఇంట్లో బహుళ కుటుంబాలు నివసిస్తూ బీపీఎల్ అర్హత కలిగి ఉంటే కొత్త ఇళ్ల మంజూరుకు అర్హులుగా పరిగణించాలని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 6,107డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తయ్యాయని, 655 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, 467 ఇళ్లు ప్రారంభం కాలేదని తెలిపారు. ప్రారంభం కాని ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులను ఎంపిక చేసి 6,094 మందికి ఇళ్లను అప్పగించినట్లు వెల్లడించారు.భూమిలేని పేద లబ్ధిదారులకు నిర్మాణంలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులపై ఎంత మొత్తం మంజూరైందో, ఇప్పటి వరకు ఎంత వ్యయం జరిగిందో, జీ ప్లస్ వన్ తరహా ఇళ్లు ఎన్ని ఉన్నాయో, వ్యక్తిగత ఇళ్లు ఎన్ని నిర్మాణంలో ఉన్నాయో సమగ్ర నివేదిక తయారు చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత ఇళ్లను నేరుగా లబ్ధిదారులకు అప్పగిస్తే, వారు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద మిగిలిన నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జీ ప్లస్ వన్ నిర్మాణాలను పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యిందా లేదా అన్న వివరాలు కూడా నివేదికలో పొందుపరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ శ్రీనివాస్, ఈడీఎం దుర్గాప్రసాద్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ జాహేదా, సీఎల్టీసీ బి. లావణ్య, కె. రాహుల్, డీఈ జాగారం,ఏఈలు స్నేహ,యాకేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు పరిపాలనపైనా వైద్యులు దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటుపై నిరంతర పర్యవేక్షణ
- వైద్యులు సమయపాలన పాటించాలి
- డాక్టర్ అందుబాటులో లేరు అనే పరిస్థితి రాకూడదు
- రోగులు, వారి బంధువులతో ఓర్పుగా, మర్యాదపూర్వకంగా మాట్లాడాలి
- ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు పరిపాలనపైనా వైద్యులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న రోజువారీ ఓపీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రుల్లో పనిచేయని యంత్రాలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో ఉన్న పరికరాల పనితీరుపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ లో భాగంగా ప్రతి పీహెచ్సీ స్థాయిలో అవసరమైన ల్యాబ్ పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం అదనంగా ఒక 108 వాహనం,రెండు 102 వాహనాలు అవసరమని అధికారులు సమావేశంలో తెలిపారు.పాముకాటు నివారణ మందులు అన్ని పీహెచ్సీల్లో తగిన నిల్వలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వైద్య వనరులు, వైద్యుల సంఖ్య, మెరుగుపర్చాల్సిన వైద్య సేవలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గర్భిణీ మహిళకు వంద శాతం ఏఎన్సీ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్పీవీ వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం లకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించాలని, 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల తల్లిదండ్రులను ప్రతి ఆశా కార్యకర్త స్వయంగా సంప్రదించి వ్యాక్సిన్ వేయించేలా చూడాలని ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ పనిచేయాలని, ఎన్సీడీతో పాటు ఇతర ఆరోగ్య సూచికలపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.వైద్యులు వైద్య సేవలతో పాటు పరిపాలనా బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాపై ప్రజల అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అందరూ సమిష్టిగా నెరవేర్చాలని తెలిపారు. వైద్యులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని,ఆసుపత్రుల్లో అనవసర గందరగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. ఒక వైద్యుడు డ్యూటీ ముగించేముందు మరో వైద్యుడు ఆసుపత్రికి చేరుకున్న తర్వాతే వెళ్లాలని, డాక్టర్ అందుబాటులో లేరు అనే పరిస్థితి ఎక్కడా రాకూడదని స్పష్టం చేశారు.ఆసుపత్రులకు అవసరమైన ప్రాథమిక ఫర్నిచర్ పూర్తిగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది రోగులతో ఓర్పుతో,మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, కఠిన పదజాలం ఉపయోగించకుండా మృదువుగా మాట్లాడాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో అవసరమైన మరమ్మతులు,ఫర్నిచర్కు సంబంధించిన అంచనాలను గురువారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు వ్యయం లక్ష లోపు ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందిస్తే కోటేషన్ ద్వారా నేరుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టవచ్చని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డీఎంహెచ్ఓ చందు నాయక్,ఎన్సీడీ పీవో డాక్టర్ అరుణాదేవి, డీఐఓ డాక్టర్ పి. సంపత్, ఐడీఎస్పీ పీవో డాక్టర్ ఐ. మోత్యా, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య మౌలిక వసతుల

## నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ – ప్రాజెక్ట్ వారీగా సమస్యలను నివేదికల్లో స్పష్టంగా పేర్కొనాలి

– కేజీబీవీ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి – విద్య, వైద్య మౌలిక వసతుల నిర్మాణ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో కొనసాగుతున్న విద్య, వైద్య మౌలిక వసతుల అభివృద్ధి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి విద్య, వైద్య రంగాల మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో 15 జూనియర్ కళాశాలల మరమ్మతు పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఇకపై నిర్వహించే ప్రతి సమీక్ష సమావేశానికి ప్రాజెక్ట్ వారీగా ఎదురవుతున్న సమస్యలను స్పష్టంగా నివేదికల్లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్య మౌలిక వసతుల అభివృద్ధి పనుల్లో ఎదురయ్యే ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో 50 లక్షలకు పైబడిన 11 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని,తిరుమలాయపాలెంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను 50 పడకలకు విస్తరించడం, జిల్లాలో జరుగుతున్న 100 పడకల ఆసుపత్రుల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.టీజీఈడబ్ల్యూఐడీసీ ద్వారా 50 లక్షలకు పైబడిన 24 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని భవిత కేంద్రాల పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని,వైరా జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల టెండర్ ప్రక్రియను త్వరగా ముగించాలని తెలిపారు.కెజిబివి పనులను సమయానికి పూర్తి చేయడంతో పాటు నిధులను క్రమం తప్పకుండా వినియోగించాలన్నారు. 14 కేజీబీవీ పనులకు నాబార్డ్ నిధులు మంజూరైనందున పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వై. వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ ఎం.యాకోబు,టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ బుగ్గయ్య, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ టి. ఉమా మహేష్, ఆర్ అండ్ బి ఈఈ ఎం.ఎ. బషీర్, పీఆర్ ఈఈ యు. మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ బజార్ వైపు కన్నెత్తి చూడరా?

- మున్సిపల్ అధికారుల అడుగు ముందుకు పడేనా!
- డ్రైనేజీలను దాటి మరి వ్యాపారాలు, నిర్మాణాలు కనిపించడం లేదా?
- దర్జాగా వ్యాపారం చేస్తున్న వ్యాపారులు!
- అధికారుల మౌనంపై ఆంతర్యమేమిటో?
- నోటీసులు ఇచ్చి మమ అనుకుంటున్నారా?
- నెలలు గడుస్తున్న మారని అధికారుల తీరు!
- మెయిన్ రోడ్డు చిరు వ్యాపారులపైనే ప్రతాపమా
- ఇదెక్కడి న్యాయమని ప్రశ్నిస్తున్న జనం
- ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే అసలు నిజాలు బహిర్గతం





**ఇల్లందు, మే 7, ప్రజాజ్యోతి:** సాధారణంగా ఓ శాఖలో ప్రతి ఒక్కరికి ఒకే నిబంధనలు ఉండడం సహజం. కానీ ఇల్లందు మున్సిపాలిటీలో మాత్రం అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని ఆమ్ బజార్ లో గత కొన్ని ఏళ్ల నుండి డ్రైనేజీలపై వ్యాపారాలు, నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అవి మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇల్లందు ప్రధాన ప్రాంతమైన ఆమ్ బజార్ లో బడా వ్యాపారులు ప్రధాన రహదారులపై చిన్నచిన్న వ్యాపారులు, బండివాళ్లపై మాత్రం కఠినంగా వ్యవహరిస్తున్న అధికారులు, ఆమ్ బజార్లో డ్రైనేజీలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నోటీసులు ఇచ్చామని చెప్పడం తప్ప, వాటి అమలులో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైనేజీలపై నిర్మాణాల కారణంగా వర్షాకాలంలో పారిశుద్ధ్య వ్యవస్థ దెబ్బతినడం వల్ల వాటి నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమ్ బజార్లో బడా వ్యాపారులు తమను ఎవరు ఏమి అనరనే ధీమాలో.. ఎవరు ఇటువైపు కన్నెత్తి చూడరనే ధోరణిలో దర్జాగా వ్యాపారాలు కొనసాగిస్తున్నప్పటికి అధికారుల మౌనం వెనుక అసలు ఆంతర్యం ఏమిటనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది. నెలలు గడుస్తున్న పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి రెట్టింపు అవుతుందనేది స్పష్టమవుతుంది. మరి ముఖ్యంగా ఆమ్ బజార్ లో డ్రైనేజీలపైనే వ్యాపారాలు, అక్రమాలు చేస్తున్నా కానీ అవి కనిపించడం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో పలు మార్లు దశల వారిగా ఆమ్ బజార్ వ్యాపారులకు మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకుండా మమ అనిపించుకున్నారనేది కండ్లకు కనిపిస్తుంది. ఇలా ఆమ్ బజార్ బడా వ్యాపారులను ఒక మాదిరిగా మెయిన్ రోడ్డు వెంబడి వ్యాపారాలు చేసే చిరు వ్యాపారుల పట్ల అంత వ్యత్యాసం ఎందుకని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆమ్ బజార్ ప్రాంతంలో జరుగుతున్న ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి, డ్రైనేజీలపై ఉన్న అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపితే అసలు నిజాలు బహిర్గతం అయ్యే అవకాశం లేకపోలేదని, ఆ దిశగా ఉన్నతాధికారులు చొరవ చూపాలని, డ్రైనేజీలపై వ్యాపారాలు, నిర్మాణాలకు చెక్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం &తలసేమి యా దినోత్సవం

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూసే తరణంలో నేనున్నాను అంటూ ముందు కొచ్చిబ్రతుకు భరోసాను ని స్తుంది ఆపదలో ఆదుకుంటుంది.. నేడు ప్రపంచ రెడ్ క్రాస్ దినో త్సవం సందర్బంగా ప్రతేక కథ నం

ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి): ఆపత్కాలంలో అత్యవసర స మయంలో ముందుకొచ్చి చే యూత నిస్తుంది రెడ్ క్రాస్ సొ




సైటీ. అతివృష్టి సంబవించిన ప్పుడు, అగ్ని ప్రమాదాలు, రో డ్డు ప్రమాదాలా బారిన పడిన వారికీ రక్తం అందించడం, ము ఖ్యంగా ఏజన్సీ జిల్లా అయినా ఆదివాసీ జిల్లా లో ప్రమాదా లు బారిన పడినవారికి శస్త్ర చికిత్సలకు, గర్భిణీ స్థిలకు అ రుదైన రక్తం గ్రూప్ లో అందు బాటులో లేనప్పుడు, తలసే మియా బాద్యులు ముఖ్యం గా చిన్నారులు ప్రతి మూడు నెలలకొక సారి రక్త మార్పిడి చేసే చిన్నారులు షాప్ కెళ్ళి చాకోలెట్లు కొనుక్కొనే స్థితిలో బ్లడ్ బ్యాంకులా చుట్టూ. వారి తల్లీ దండ్రులు తీరగడం చా లా బాధాకరం. అనాథ శవా లకు అంతిమ క్రియలు, రక్త దాన శిబిరాలు, వేసవిలో చలి వేంద్రాలు. కరోనా సమయం లో పాదాచార్యులకు ఆహారం పంపిణి. పర్యావర్ణం కాపాడేం దుకు మొక్కలు నాటడం, ఓటు హక్కు పై అహగాహ నా, దారిద్ర్య రేఖకు దగ్గరగా ఉన్న వారికీ వృత్తి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడంతో పాటు అనేకసేవ కార్యక్రమలు చేప డుతూ సమాజ సేవలో పాలు పంచుకుంటూ ఆదర్శంగా ని లుస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ లో యువత, యువజన సంఘా లు, స్వచ్చంద స్వంస్థలు,ముం దుకొచ్చినప్పుడే సమా సమా జ నిర్మాణంలో భాగస్వాము లు కావాలని కోరుతున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థకులు జూన్ హేండి దునాట్ జన్మది న సందర్బంగా మే 8 రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటారు. రెడ్ క్రాస్ సొసైటీ కి రాష్ట్ర అ ధ్యక్షులుగా రాష్ట్ర గవర్నర్ జి ల్లాలో కలెక్టర్ వ్యవ హారి స్తా రు.



సభ్యులు జివితకాల స భ్యులుగా కలెక్టర్ చే మేనేజిం గ్ కమిటీ ఎన్నుకోబడి స్వం తంగా సేవాలందిస్తారు.

### రక్తదానంలో అందరికి ఆదర్శం బాల శంకర్ కృష్ణ:

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మోచి గల్లికి చెందిన బాల శం కర్ కృష్ణ సినీ నటుడు చిరంజీ విని ఆదర్శం తీసుకోని 1996 లో సేవ సమితి ద్వారా రక్తధా నం మొదలైన ప్రస్థావనం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గా. యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు గా 29 సంవత్సరాలనుండి ఎన్నో సామాజిక కా ర్య క్రమాలకు పెద్ద పిటావేస్తూ ఆపత్కాలంలో ప్రమాదలా బా రిన, శస్థ్ర చికిత్సలకు, గర్భిణీ లకు సకాలంలో స్పందించి రక్త దానం చెయ్యడం, అనాథ శ వాలకు అంతిమ క్రియలు, రక్త దాన శిబిరాలు, కరోనా లాంటి విపత్తులో పాదచారులకు ఆ హారం అందించడం, పోలీస్ అమర వీరుల దినోత్సవం సం దర్బంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, వేసవిలో చలి వేంద్రాలు ఏర్పాటు తో పాటు సమాజ సేవలో అందరి మన్ననలు అందుకొని 85 పై చీలుకు రక్తదానం చేసినందు కు కృష్ణ సేవలు గుర్తించి రా ష్ట్ర రాజ్ భవన్ లో రాష్ట్ర గవ ర్నర్ చేతుల మీదిగా రాష్ట్ర ఉ త్తమ రక్త దాన పురస్కారం అందుకున్న సంగతి తెల్సిందే.

గత సంవత్సరం జూన్ 14 న ప్రపంచ రక్త దాతల దినోత్స వం సందర్బంగా రిమ్స్ ఆడిటో రియంలో బాల శంకర్ కృష్ణ జిల్లా కలెక్టర్ చేతుల మీదిగా 89 వ సారి రక్తదానం చేసి ప్ర




శంశా పత్రం అందుకున్నారు. బాలశంకర్ కృష్ణ 100 సార్లు రక్తదానం చేసి జిల్లా ప్రజల మ న్ననలు అందుకోవాలని కోరు దాం.

# 2లక్షల రుణమాఫీ చూపించండి

గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. రూ.50వేల కోట్ల రుణమాఫీ చేస్తామని కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఇప్పటివరకు మాఫీ చేశారని వెల్లడించారు. రుణమాఫీపై ఇచ్చిన హామీ గురించి, రేవంత్‌రెడ్డి రుణమాఫీ ఎందు చేయడం లేదని రాహుల్‌గాంధీని



ప్రశ్నిస్తున్నామని అందులో తప్పేమిలేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌తోనే పదేళ్ల పాటు రైతన్నలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. 2009 నుంచి కేటీఆర్ అప్రతిహతంగా ఎమ్మెల్యేగా ఎన్నుకోబడుతున్నారని, పది సంవత్సరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ మంత్రిగా పేరొందిన వ్యక్తని ప్రశంసించారు. జాతీయ మీడియా కూడా కేటీఆర్‌ను జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తించిందని వివరించారు. కేటీఆర్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఒక్కసారైనా ఎమ్మెల్యేగా మహేష్‌కుమార్ గెలవలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం అడ్డగోలుగా, పీసీసీ స్థాయిని మరిచిపోయి , ధనం, అధికార అహంకారంతో మాట్లాడుతు న్నారని విమర్శించారు. నీచస్థాయి మాటలు మాట్లాడితే తాము కూడా మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు.




కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉ ంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాల ముఠా గుట్టు రట్టు

## నకిలీ జనన ధృవీకరణ పత్రా లు, ఓటర్ కార్డులు, ఆధార్ కార్డుల మార్పిడి చేస్తున్న ఐ దుగురు అరెస్ట్

## మావల పోలీసుల ఆధ్వర్యం లో కేసు ఛేదన

## ఆరుగురు పై కేసు, ఒకరు పరారి

## 280కు పైగా డిజిటల్ పత్రా లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

## వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి): నకిలీ పత్రాల మూఠా గుట్టు ను రట్టు చేశారు మావల పోలీ సులు. నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు ఓటర్ కార్డులు ఆధార్ కార్డుల మార్పిడి చేస్తున్న ఐదుగురు నీ అరెస్టు చేసి వారి నుండి 2008 పైగా డిజిటల్ పత్రాలు మొబైల్ ఫో న్లు స్వాధీనం చేసుకున్నారు. గురు వారం స్థానిక మావల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ పాల్గొని నేరస్థుల వివరాలను తెలియజేశారు.

ఆదిలాబాద్ పట్టణం లోని దస్నాపూర్ రోడ్డులో యూని యన్ బ్యాంక్ సమీపంలో నకిలీ జనన ధృవీకరణ ప త్రాలు జారీ చేస్తున్నారనే స మాచారంపై మావల పోలీసు లు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారని, మున్సిపల్ కౌన్సిల్ కమిషనర్ ఎ. జగదీ శ్వర్ గౌడ్ ఫిర్యాదు మేరకు వి చారణ ప్రారంభించగా, ఒక వ్యక్తి సమర్పించిన జనన ధృ వీకరణ పత్రం మున్సిపల్ కా ర్యాలయ రికార్డుల్లో లేకపోవ డంతో మోసం వెలుగులోకి వచ్చింది.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదే శాల మేరకు మావల ఇన్స్పెక్ట ర్ కె. స్వామి ఆధ్వర్యంలో ప్ర త్యేక బృందం దర్యాప్తు చేపట్టి మే 7న ఐదుగురు నిందితుల ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అ యిన నిందితులు ఓసా రవికు మార్ (విద్యార్థి),షేక్ అమీర్ (నిరుద్యోగి), అబ్దుల్ ము జా హిద్ (కిరాణా దుకాణదారు డు),అబ్దుల్ తన్వీర్ (విద్యా ర్థి / కంప్యూటర్ వ్యాపారి) అడపా సంతోష్ (మీ సేవా కేంద్రం నిర్వాహకుడు)మరో నిందితుడు జునైద్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపా రు.నిందితులు మొబైల్ ఫోన్లు, పిడిఎఫ్ ఎడిటింగ్ యాప్స్ ఉపయోగించి నకిలీ జనన ధృవీకరణ పత్రాలు, ఓ టర్ ఐడీ కార్డులు, ఆధార్ కా ర్డుల్లో మార్పులు చేసి అమా యక ప్రజలను మోసం చేస్తు న్నట్లు విచారణలో వెల్లడైంది. ప్రభుత్వ పథకాలు పొందేలా చేస్తామని నమ్మబలికి ఒక్కో పత్రానికి రూ.1500 నుండి రూ.3000 వరకు వసూలు చేసినట్లు




పోలీసులు తెలిపా రు. నిందితుల వద్ద నుండి 28 0కు పైగా డిజిటల్ పత్రాలు ఉ న్న మొబైల్ ఫోన్లు, నకిలీ ఓట ర్ కార్డులు, నకిలీ జనన ధృవీ కరణ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూ చనలు చేశారు. జనన ధృవీక రణ పత్రాలు వంటి ప్రభుత్వ పత్రాలను కేవలం మున్సిపల్ కార్యాలయం లేదా అధికారిక మీ సేవా కేంద్రాల ద్వారానే పొందాలని సూచించారు. అ ధిక మొత్తంలో డబ్బులు తీసు కొని త్వరగా పత్రాలు తయా రు చేస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని తెలిపారు. నకిలీ పత్రాలను వినియోగించడం కూడా చట్టరీత్యా నేరమని, అటువంటి పత్రాలు భవిష్య త్తులో ధృవీకరణ సమయం లో తిరస్కరణకు గురయ్యే అ వకాశం ఉందని తెలిపారు. అ నుమానాస్పదంగా పత్రాలు త యారు చేస్తున్న వ్యక్తులపై వెం టనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా సమీప ప్రభుత్వ కార్యా లయానికి సమాచారం ఇవ్వా లని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావ ల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాం త్ ఐపిఎస్, సిఐ కర్ర స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉ న్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# కరీంనగర్‌లో దాడులతో ఉద్రిక్తత

చెందిన కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. బీజేపీ కార్యకర్తలపై బీఆర్ఎస్ శ్రేణులు కర్రలతో దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసి.. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను క్యాంప్ కార్యాలయానికి తరలించి, గేట్లు మూసేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీ శ్రేణులు ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ఉదయం కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు పాడి కౌశిక్‌రెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. బీజేపీ శ్రేణులను చెదరగొట్టారు. భారీ బందోబస్తు నడుమ కౌశిక్ రెడ్డిని కరీంనగర్ నుంచి హుజురాబాద్‌కు తరలించారు. హుజురాబాద్ క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా లోపలికి దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయంపై దాడికి యత్నించారు. దీంతో వారిని బీఆర్ఎస్ కార్యకర్తలు, కౌశిక్ రెడ్డి అనుచరులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు ఉండగానే బీజేపీ శ్రేణులు చొచ్చుకురావడంతో కౌశిక్ రెడ్డి అనుచరులు వారిపై కర్రలతో దాడి చేశారు. దీంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. 'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి



వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ–టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉ సిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బండి సంజయ్ అనుచరుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ గుండాలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టారని తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు, కార్యకర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజీనామాకు మమత ససేమిరా

ఇటీవల మమతా బెనర్జీ ప్రకటించారు. దీంతో ఈ చర్య అనివార్యమయ్యింది. లేకుంటే రాజ్యాంగ పరంగా చిక్కులు వచ్చేవి. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి కట్టబెట్టారు. దీంతో సొంతంగా



ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ప్రకటించారు. రోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువేందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె భీష్మించుకున్నారు. బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి గురువారంతో ముగిసింది. అయినా సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రకటించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967